


# విజయభాను

విశాఖపట్నం, శనివారం 22-04-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 185 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## ఆదాయార్జన శాఖల్లో
# మెరుగైన విధానాలు ఉండాలి

### కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపి

### డ్రగ్స్, మత్తుపదార్థాలను నివరణకు దృష్టిపెట్టాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ఆదాయార్జన శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆదాయాన్ని ఆర్జించే శాఖలపై సీఎం జగన్ శుక్రవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి డిప్యూటీ సీఎం (ఎక్సైజ్) నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు, స్పెషల్ సీఎస్‌లు నీరబ్‌కుమార్ ప్రసాద్, రజత్ భార్గవ, భూగర్భ గనుల శాఖ ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ముఖ్యకార్యదర్శి శ్యామలరావు, హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న, పీసీసీఎఫ్ వై. మధుసుదన్‌రెడ్డి, వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి గుల్జార్, రవాణాశాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా, పురపాలక శాఖ కమిషనర్ కోటేశ్వరరావు, స్టాంప్, రిజిస్ట్రేషన్స్ కమిషనర్ రామకృష్ణ, సేల్స్ టాక్స్ స్పెషల్ కమిషనర్ అభిషిక్త్ కిషోర్, అడిషనల్ డీజీలు ఎన్.సంజయ్, రవిశంకర్ అయ్యన్నార్, ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, మైన్స్ డైరెక్టర్ వి.జి.వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఆదాయాలను ఆర్జించే శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలి దీనివల్ల సమర్థత పెరుగుతుందని, పన్నులు చెల్లించేవారికి సౌలభ్యంగా సేవలు అందుతాయి.. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి మానవ ప్రమేయాన్ని తగ్గించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలందించే విధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి వీటిని అధ్యయనం చేసి వచ్చే సమీక్షా సమావేశంలో తనకు నివేదించాలన్న సీఎం ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎంతమేర లక్ష్యాలను చేరుకున్నామో సీఎం జగన్‌కు వివరించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించిన అధికారులు గత ఏడాదితో పోలిస్తే వాణిజ్య పన్నుల ఆదాయ వృద్ధిలో ఏపీ మెరుగైన పనితీరు.

కర్ణాటక, మహారాష్ట్రల కంటే మెరుగైన స్థానంలో ఏపీ గత ఏడాదితో పోలిస్తే కర్ణాటకలో 27.51శాతం, మహారాష్ట్రలో 24.4 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 25.29శాతం వృద్ధి 2022-23లో రాష్ట్రంలో వాణిజ్యపన్నుల తరువాయి 2లో..

## డిజిటల్ చెల్లింపుల్లో
# భారత్ నంబర్ వన్

### సివిల్ సర్వీస్ డేలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

### నేషన్ ఫస్ట్.. సిటిజన్ ఫస్ట్ అని ప్రధాని మోదీ నినాదం



దిల్లీ: రాబోయే 25 ఏళ్లలో.. పెద్ద లక్ష్యాలను సాధించేందుకు దేశం వేగంగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. ఈ ఏడాది 'సివిల్ సర్వీస్ డే' ఎంతో ఘనంగా నిర్వహించారు. దీంట్లో పాల్గొన్న కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో మనం స్థానంలో ఉన్నామని.. దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటోందని వ్యాఖ్యానించారు. 'ఈ రోజు నేను భారతదేశంలోని ప్రతి పౌర సేవా అధికారికి ఒకటి చెప్పదల్చుకున్నా. మీరు చాలా అదృష్టవంతులు. ఈ కాలంలో దేశానికి సేవ చేసే అవకాశం మీకు లభించింది. మనకు తక్కువ సమయం ఉంది. కానీ ఎక్కువ సామర్థ్యం ఉంది. మన లక్ష్యాలు కష్టం. కానీ మన ధైర్యం తక్కువ కాదు. మనం పర్వతాన్ని అధిరోహించవలసి ఉంటుంది.. కానీ మన ఉద్దేశాలు ఆకాశం కంటే ఉన్నతమైనవి' అని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు.

'మన ప్రణాళికలు ఎంత గొప్పగా ఉన్నా.. అవి కాగితంపై ఎంత బాగున్నా.. చివరి వ్యక్తికి డెలివరీ అవ్వడం ముఖ్యం. సివిల్ సర్వీస్ అధికారులు దేశాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. పేదలకు సుపరిపాలన అందించడానికి.. దేశంలో అభివృద్ధిని వేగవంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. గత తొమ్మిదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది. దాని వెనుక వారి కృషి ఉంది. 9 ఏళ్లలో దేశంలోని నిరుపేదలు సుపరిపాలనపై నమ్మకం పెంచుకున్నారు. కోవిడ్ సంక్షోభం ఉన్నప్పటికీ.. నేడు భారతదేశం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ' అని మోదీ వివరించారు.

## త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్



విజయవాడ, (విజయభాను న్యూస్) : నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

ఉపాధ్యాయులు, తరువాయి 2లో..

## ఏపీలో వర్షాలకు అవకాశం

### రెండు రోజుల పాటూ అలర్ట్ - ఇటు ఎండలు కూడా అంతే



తాడేపల్లి, (విజయభాను న్యూస్) : ఏపీలో వర్షాలు కురుస్తాయంటోంది వాతావరణశాఖ. తెలంగాణ నుంచి దక్షిణ తమిళనాడు వరకు రాయలసీమ మీదుగా ద్రోణి కొనసాగుతోంది. సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉంది.. ఈ ప్రభావంతో శుక్ర, శనివారాల్లో తరువాయి 2లో..

## విదేశీ కరెన్సీ విషయంలో
# టీటీడీకి ఊరట



తిరుమల, (విజయభాను న్యూస్) : భక్తులు సమర్పించే విదేశీ కరెన్సీ వ్యవహారంలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)కి కేంద్రం ఊరటనిచ్చింది. శ్రీవారికి విదేశీ దాతలు లేదా భక్తులు సమర్పించే కరెన్సీని బ్యాంకులో డిపాజిట్ చేసుకోవడానికి తరువాయి 2లో..

# చందనోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దర్శన ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ఈ నెల 23వ తేదిన జరగబోవు చందనోత్సవాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు.

శుక్రవారం సాయంత్రం సింహచల కొండపై ఆనందనిలయంలో చందనోత్సవ ఏర్పాట్ల పై పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా ఈ నెల 23వ తేది తెల్లవారుజామున 3 గంటల నుంచి 3.30 మధ్య ఆలయ ధర్మకర్త మరియు వారి కుటుంబ సభ్యులతో పాటు దేవాదాయశాఖ మంత్రివర్యులు స్వామివారిని దర్శించుకుంటారని అదే సమయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం 3.30 నుండి 4.30 గంటల మధ్య వివిఐపి దర్శనాలు, దేవస్థాన ట్రస్టు సభ్యులు స్వామి వారిని దర్శించుకుంటారన్నారు. రూ 300/-లు, రూ 1000/-మరియు రూ1500/- టిక్కెట్లలో దర్శన టైమింగ్స్ ను ముద్రించడం జరుగుతుందన్నారు. తెల్లవారుజామున 4.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు ఉచిత దర్శనంతో పాటు రూ.300/- మరియు రూ.1000/- దర్శనం టైమింగ్స్ తో కూడిన టిక్కెట్ల పై భక్తులు దర్శనం చేసుకోవచ్చున్నారు. అదే విధంగా వివిఐపి లు స్లాట్ 1 ఉదయం 5.00 గంటల నుండి 7.00 గంటల మధ్య , స్లాట్ 2 ఉదయం 8.00 గంటల నుండి 10.00 మధ్య దర్శన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. మీడియాను ఉదయం 5.00 నుంచి 7.00 గంటల మధ్య దర్శనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి 20 తరువాయి 2లో..

## వెయ్యి కిలో మీటర్లు దాటిన యువగళం పాదయాత్ర



కర్నూలు : ఈ ఏడాది జనవరి 27న ప్రారంభమైన నారా లోకేష్ పాదయాత్ర.. 77వ రోజుకు చేరుకుంది. కర్నూలు జిల్లాలోని ఆదోని నియోజకవర్గంలో.. శుక్రవారం వెయ్యి కిలోమీటర్ల మైలురాయిని లోకేష్ క్రాస్ చేశారు. ఆదోని టౌన్ సిరిగుప్ప క్రాస్ వద్ద 1000 కిలోమీటర్ల పాదయాత్రను యువనేత పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు కడికత్త క్రాస్ వద్ద బహిరంగ సభలో తరువాయి 2లో..

## అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై సుప్రీం స్టే



దిల్లీ: మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కడప ఎంపీ అవినాష్‌రెడ్డిముందస్తు బెయిల్ అంశంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది.

ఈ నెల 25 వరకూ అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను వివేకా కుమార్తె డాక్టర్ సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ అంశంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తరువాయి 2లో..



# లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి సేవలు మరింత విస్తృతం కావాలి

– రూ. లక్షా ఏభై వేలు విరాళం ఇచ్చిన కమలా నాగిని




విశాఖపట్నం(విజయభాను న్యూస్) : నగరం లోని లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి సేవలు మరింత విస్తృతం కావాలని వైశాఖీ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు లింగం కమలా నాగిని పేర్కొన్నారు.ఆమె తన మాతృ మూర్తి పోతినేని లక్ష్మి పేరు మీద లక్షా ఏభై వేలు రుపాయాలు లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రికి శుక్రవారం విరాళంగా అందించారు.నగరంలోని లయన్స్ క్యాన్సర్, జెనరల్ ఆసుపత్రిని ఆమె సందర్శించారు. రోగులకు చిరు నవ్వుతో అందిస్తున్న సేవలను చూసి ఆమె హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కమలా నాగిని మాట్లాడుతూ ఆసుపత్రి రూపు రేఖలు మార్చేందుకు తమవంతు సాయం అందిస్తామన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. దాతలు సాయం తో అదునాతన వైద్య పరికరాలు రోగులకు అందుబాటులోకి తెస్తామన్నారు.ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ లయన్ డాక్టర్ వి. ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ రోగులకు 24గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అదునాతన లేబరేటరీ, మెడికల్, స్కానింగ్, క్యాన్సర్ చికిత్స సదుపాయాలు ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కొరారు. విశాఖి లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఏ. సుశీలా నాగరాజ్, సిహెచ్. విజయలక్ష్మి, తదితరులును ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం – పోతిన శివ




మధురవాడ (విజయభాను న్యూస్) : వేసవిలో చలివేంద్రాల ద్వారానే ప్రజల దాహార్తిని తీర్చగలమని మాతృశ్రీ బిల్డర్స్ & చారిటబుల్ ట్రస్ట్, శ్రీరామబుద్ధ వెల్ఫర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మహా విశాఖ 6 వార్డు పరిధి బక్కన్నపాలెం 80అడుగుల రోడ్డులో గల మాతృశ్రీ కార్యాలయం వద్ద పెరుగుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాతృశ్రీ సంస్థల అధినేత పోతిన శివ మాట్లాడుతూ..గత 5సం లుగా మాతృశ్రీ బిల్డర్స్& చారిటబుల్ ట్రస్ట్,శ్రీరామబుద్ధ వెల్ఫర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, సామాజిక సేవతో సంతృప్తి కలుగుతుందని, కార్మికులకు పాదచారులకు, వాహనదారులకు వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ, మంచినీరు, శీతలపానీయాలు అందిస్తామని తెలిపారు. యువకుత సమాజ శ్రేయస్సుకు తమవంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాతృశ్రీ బిల్డర్స్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అక్షయతృతీయ కు అష్టలక్ష్మి ఆలయం సిద్ధం



మధురవాడ (విజయబాను న్యూస్) : అక్షరతృతీయ పర్వదినం పురస్కరించుకొని 6 వ వార్డ్ పరిధి కొమ్మాది శ్రీ అష్టలక్ష్మీ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి నున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ స్వామీజీ తెలిపారు. ఆలయం ప్రతిష్టించి 12 వసంతాలు పూర్తి కావడంతో ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యన్నారాయణ మూర్తి, రమాదేవి దంపతులు ఆధ్వర్యంలో పుష్కర వార్షికోత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం 5:30 సుప్రభాతసేవ, 6:30 నుండీ భక్తులకు సర్వదర్శనములు, 8:00 విష్వక్సేన పూజతీ మండలారాధనలు.11:30 శ్రీలక్ష్మీనారాయణ హెూమములు అదేవిధంగా సాయంత్రం - 4:45 నుండి విశేష సేవలు- శేషవాహనం, గరుడ వాహనములపై ఏకకాలంలో తిరువీధి ఉత్సవం నిర్వహిస్తున్నామని అలాగే రాత్రి 6:00 గం.ల నుండీ శ్రీలక్ష్మీనారాయణులకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, అనంతరం భక్తులకు ఆశీర్వచన, తీర్థప్రసాదములు అందించనున్నామని శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## వెయ్యి కిలో మీటర్లు దాటిన యువగళం పాదయాత్ర

నారా లోకేష్ మాట్లాడారు. యువగళం పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు దాటిన సందర్బంగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. 'నేను 1000 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసుకున్నాను. దానిని సాధ్యమయ్యేలా చేసిన ప్రజలకు నమస్కరిస్తున్నా. రాయలసీమ ప్రజలకు జేఎంఆర్ (జగన్ మోహన్ రెడ్డి) చేసిన అన్యాయాలను ఎత్తి చూపేందుకు ఇదొక అవకాశంగా భావిస్తున్నాను. రాయలసీమలోని ప్రతి కుటుంబాన్ని సుభిక్షంగా మార్చాలని కోరుకుంటున్నాను. ఈ పరివర్తనలో నాకు సహాయం చేయడానికి.. యువత వారి ఆలోచనలను నాతో పంచుకోవాలని కోరుతున్నాను' అని లోకేష్ ట్వీట్ చేశారు. వాట్సాప్ నంబర్, వెబ్‌సైట్, మెయిల్ ఐడీని పోస్టు చేశారు. వెంటిలేటర్ మీద ఉన్నది వైసీపీ కాదు.. టీడీపీనే: వల్లభనేని వంశీ ఏపీ ప్రజల గుండెచప్పుడు విని వారికి భరోసా ఇచ్చేందుకు.. నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. కుప్పం సమీపంలోని లక్ష్మీపురంలో ఉన్న శ్రీవరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి.. సరిగ్గా 11.03 గంటలకు ఆలయం వద్ద నుంచి తొలి అడుగు వేసి పాదయాత్ర ప్రారంభించారు. రాష్ట్రంలో కాలి నడకన తిరిగి క్షేత్రస్థాయి పరిస్థితులను కళ్లారా చూస్తానని లోకేష్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగనుంది.

లోకేష్ పాదయాత్ర జరగనున్న 400 రోజులూ.. ఆయన వెంట 400 మంది వాలంటీర్లు ఉండనున్నారు. పలు జిల్లాలకు చెందిన క్రియాశీలక కార్యకర్తలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ.. వారిని వాలంటీర్లుగా నియమించింది. వీరి కోసం లోకేష్ బస చేసే ప్రాంతంలో ప్రత్యేకంగా జర్మన్ షెడ్లు వేసి మంచాలను అందుబాటులో ఉంచుతున్నారు. అక్కడే భోజన ఏర్పాట్లూ చేస్తున్నారు. పాదయాత్ర జరిగే 400 రోజులూ కాన్వాయ్‌లోనే నారా లోకేష్ విశ్రాంతి తీసుకోనున్నారు. కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర.. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియనుంది.

## శుక్రవారం టౌన్ ప్లానింగ్ "స్పందన"కు 8 ఫిర్యాదులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : జివియంసి పరిధి లో ఉన్న 8 జోన్ల లో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో అదికంగా వస్తున్న పిర్యాదులు నేపద్యం లో జివియంసి కమీషనర్ సి ఎం సాయి కాంత్ వర్మ టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "స్పందన" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం లో భాగంగా చీఫ్ సిటీ ప్లానర్ వి. సునిత గారి ఆధ్వర్యంలో డిసిపిలు, ఎసిపిలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, శుక్ర వారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్ "స్పందన" కార్యక్రమం లో ఎస్టేట్ వింగ్ -01, జోన్ 3 - 01, జోన్ 4 - 01, జోన్ 5-02, జోన్ 6 -03, మొత్తం - 08 పిర్యాదులు అందినట్లు కమీషనర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. మహా నగర పాలక సంస్థ పరిధి లో ఉన్నటువంటి 8 జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగం పై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియజేయలన్నా, జివిఎంసి లో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ : 1800 4250 0009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "ఫోన్ నంబర్ : 81878 97569" కు వారి యొక్క మొబైల్ నుండి తమ పిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డు నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్స్ యాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపట్టబడునని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయడ మైనది.

## జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఏపీ స్టేట్ పీఆర్వోగా హేమసుందర్



**అనంతపురం (విజయభాను న్యూస్) :** జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఏపీ స్టేట్ ప్రెస్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్వో)గా విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావును నియమిస్తూ జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు "నీలూరి రుషింగప్ప" నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నేటి నుండి రాష్ట్రంలో సంఘ

కమిటీలు వేయించి చేనేత వర్గాల సమస్యలపై స్పందించి వాటిని మీడియా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి చేనేత కార్మికులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందే విధంగా పోరాటం చేయాలని సూచించారు. చేనేతలను చైతన్య పరిచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని వాటి నివేదికలు రాష్ట్ర,కేంద్ర శాఖలకు పంపాలని అలాగే రాష్ట్ర కమిటి సూచన మేరకు నడచుకొని సంఘం నియమ నిబంధనలు పాటించాలని

జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప ఆదేశాలు జారీ చేశారు.

## చందనోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దర్శన ఏర్పాట్లు

మీటర్లకు ఒక వాటర్ పాయింట్ ను దేవస్థానం మరియు జి.వి.ఎం .సి ఏర్పాటు చేస్తున్నాయన్నారు. టాయిలెట్ల ఏర్పాటు, శానిటేషన్ పనులను జివియంసి చేపట్టిందన్నారు. భక్తులు రదీగా ఉండే ప్రదేశాలను గుర్తించి అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నడక మార్గంలో కూడా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం

విద్యుత్తు ఉండేలా అవసరమైన చర్యలు విద్యుత్తు శాఖ చేపట్టిందని కలెక్టర్ అన్నారు. పోలీసు కమిషనర్ డాక్టర్ సి.ఎం. త్రివిక్రమ్ వర్మ మాట్లాడుతూ భక్తులు అధికంగా ఉండే రద్దీప్రాంతాలను ముందుగా గుర్తించడం జరిగిందని, అటువంటి చోట్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోభస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

కొండ దిగువన వాహనాలకు పార్కింగ్ ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. కొండపైన కామన్ కామాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో సింహాచల ఇఒ త్రినాదరావు, చీఫ్ పెస్టివల్ ఆఫీసర్ అజాద్, డి.సి.పిలు ఆనందరెడ్డి, వి.నాగన్న, విద్యాసాగర్ నాయుడు, సంబంధిత శాఖల అదికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్

ఉద్యోగుల బదిలీల పై సమీక్షించాం. త్వరలో బదిలీల పై నిర్ణయం తీసుకుంటాం. బదిలీలకు పారదర్శకమైన విధానాన్ని తీసుకొస్తాం. ఇందు కోసం ఇతర రాష్ట్రాలలోని అంశాలను కూడా పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. "విశాఖపట్నం పరిపాలన రాజధాని మా పాలసీ. అమరావతి రాజధాని అయితే, చంద్రబాబు కాపురం హైదరాబాద్‌లో ఎందుకు పెట్టారు. కాపురానికి, రాజధానికి సంబంధం ఏంటి?" అని మంత్రి ప్రశ్నించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో బాధ్యతారాహిత్యంగా కొందరు మాట్లాడారు. నేను ముందే చెప్పాను. ఈ రోజు బిడ్డింగ్‌తో ఆ విషయం స్పష్టమయింది. మేము చాలా స్పష్టంగా స్టీల్ ప్లాంట్ కేంద్రం ఆధీనంలోనే ఉండాలని చెప్తున్నాం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు మేము వ్యతిరేకం." అని మంత్రి బొత్స స్పష్టం చేశారు. విద్యార్థులకు రాగి జావ నిలిపేశామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పరీక్షలు, ఒంటిపూట బడుల వల్లే చిక్కీలు ఇస్తున్నామని ఆయన తెలిపారు.

## ఏపీలో వర్షాలకు అవకాశం

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయంటున్నారు. అలాగే ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. అలాగే ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో గణనీయమైన మార్పు ఉండదంటున్నారు.

మరోవైపు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.. వడగాలులు కూడా వీస్తున్నాయి. రాష్ట్రంలో కర్నూలు జిల్లా మంత్రాలయంలో అత్యధికంగా 44.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని 700కుపైగా ప్రాంతాల్లో 40 డిగ్రీలకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఐఎండి అంచనాల ప్రకారం శుక్రవారం 40 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది.. ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రజలు విపత్తుల సంస్థ మెసెజ్ అందినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

శుక్రవారం వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు(48) :- అల్లూరి జిల్లా 1, అనకాపల్లి 14, గుంటూరు 7, కాకినాడ 7, కృష్ణా 4, ఎన్టీఆర్ 4, పల్నాడు 1, విశాఖపట్నం 1, విజయనగరం జిల్లాలో 9 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. గురువారం అనకాపల్లి 8, విజయనగరం ఒక మండలంలో తీవ్రవడగాల్పులు వీచాయి. మరో 51 మండలాల్లో వడగాల్పులు నమోదైనవి. మరోవైపు తెలంగాణకు కూడా వర్ష సూచన ఉందంటోంది వాతావరణశాఖ. ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. అక్కడక్కడా ఈదురుగాలులు కూడా వీచాయి. మరో రెండు రోజుల పాటూ పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయంటున్నారు. గురువారం కూడా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఓ మోస్తరు వానలు పడ్డాయి. బాబోయ్ ఎండలు.. బండరాయి పగిలిపోయింది అటు వర్షాల సంగతి అలా ఉంటే.. తెలంగాణలో ఎండలు కూడా మండిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 41- 44 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. గురువారం 40-42 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లో కూడా ఎండలు దంచికొడుతున్నాయి. వేడిగాలులతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## విదేశీ కరెన్సీ విషయంలో టీటీడీకి ఊరట

కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. బ్యాంకులో డిపాజిట్ చేసుకోవడానికి టీటీడీకి మినహాయింపును ఇచ్చింది.

వివరాల ప్రకారం.. భక్తులు సమర్పించే విదేశీ కరెన్సీ విషయంలో టీటీడీకి కేంద్రం మినహాయింపు ఇచ్చింది. వీటిని భక్తులు సమర్పించిన కానుకలుగా పేర్కొనాలని కేంద్రం సూచించింది. సెక్షన్ 50 ప్రకారం టీటీడీకి మాత్రమే ఈ మినహాయింపు ఇస్తున్నట్టు కేంద్ర హెూంశాఖ కార్యదర్శి ముత్తుకుమార్ తెలిపారు. ఈ మేరకు టీటీడీ ఈవోకు కేంద్రం సమాచారం ఇచ్చింది.

## ఆదాయార్జన శాఖల్లో మెరుగైన విధానాలు ఉండాలి

ఆదాయం రూ. 51,481 కోట్లు. 93.24శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్టుగా వెల్లడించిన అధికారులు. ఈ ఆర్థిక సంవత్సరంలో (2023-24) రూ.60,191 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు. లీకేజీలను అరికట్టి, సమగ్ర పర్యవేక్షణలద్వారా లక్ష్యాన్ని చేరుకునే మార్గాలపై దృష్టిపెట్టినట్లు వెల్లడించిన అధికారులు. సీఎం ఆదేశాల మేరకు డేటా అనలిటిక్స్, ఆటోమేషన్, శాఖలతో సమన్వయం, ఎగవేతలపట్ల అప్రమత్తత, సమర్థతను పెంచుకునే పద్ధతుల ద్వారా పనితీరును మెరుగుపరుచుకుంటున్నామన్న అధికారులు.

యంత్రాంగంలో సరైన విధానాలను అమలు చేయడం ద్వారా సమర్థత గణనీయంగా పెరుగుతుందని, దీనివల్ల లీకేజీలు అరికట్టడమే కాకుండా పన్ను చెల్లింపుదారులకు చక్కటి సేవలు అందుతాయని, తద్వారా ఆదాయాలు పెరుగుతాయన్న సీఎం. వీటిపై దృష్టిపెట్టాలన్న సీఎం. స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఆదాయం వృద్ధి చెందినట్టుగా తెలిపిన అధికారులు గత ఐదేళ్లుగా క్రమంగా పెరుగుతూ వస్తున్న స్టాంపులు రిజిస్ట్రేషన్ల ఆదాయం 2018-19లో ఈ శాఖ ఆదాయం రూ.4725 కోట్లు కాగా, 2022-23 నాటికి రూ. 8071కోట్లకు చేరిన ఆదాయం రిజిస్ట్రేషన్లు, టౌన్ ప్లానింగ్ విభాగాలు, మండల కార్యాలయాలు, గ్రామవార్డు సచివాలయాలు సహా ఇతర చోట్లకూడా ఎక్కడా కూడా అవినీతికి ఆస్కారం ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన...మల్లాడి



యానాం : రంజాన్ పర్వదిన్నాని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ను పుదుచ్చేరి ప్రభుత్వ డీల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణా రావు ఏర్పాటు చేశారు. యానాంలో ఉన్న పెద్ద మసీదు,పెర్రి రోడ్డులో ఉన్న రెండు మసీదులో ఇచ్చారు రోడ్డు ప్రమాదం కారణంగా మసీదులో జరిగిన ప్రార్థనలో మల్లాడి కృష్ణారావు పాల్గొలేకపోవడంతో తన స్వగృహానికి పెద్ద మసీదులో పెద్దలు, నిర్వాహకులు వెళ్లి కలిసారు అనంతరం కురాన్ లో ప్రార్థన చేశారు దుస్సాలవాలతో సత్కరించారు ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఏడాది రంజాన్ నెలలో సోదరులకు విఫ్తార్ విందు ఇస్తూ ఉంటారు అదేవిధంగా ఈ ఏడాది కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అన్నారు ఈకార్యక్రమంలో యానాం కాజీ ఎం ఎ పైజుద్దీన్, ఎండి భాషా , హుస్సేన్, ఇమ్రాన్, కలిషా , సుభాన్, షాబాజ్, షేక్ వలీ భాష తదితరులు పాల్గొన్నారు

## అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై సుప్రీం స్టే

అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. ఆ ఉత్తర్వులు ఆమోదయోగ్యమైనవి కాదని అభిప్రాయపడింది.

అవినాష్‌కు ముందస్తు బెయిల్ ఇస్తే కేసు విచారణపై దాని ప్రభావం పడుతుందని సీబీఐ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో ప్రలోభాలు కూడా పనిచేశాయని చెప్పారు. అనంతరం ధర్మాసనం స్పందిస్తూ ఈనెల 24న పూర్తిస్థాయి విచారణ చేపడతామని.. అప్పుడు అన్ని విషయాలను పరిశీలిస్తామని స్పష్టం చేసింది. ఈనెల 24 వరకు అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దని సీబీఐని ఆదేశించింది. ఈనెల 30లోపు కేసు విచారణ పూర్తిచేయాలంటూ గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను పొడిగిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.

# పిఎసిఎస్ చైర్మన్‌గా సుమర్ల సూరిబాబు బాధ్యతల స్వీకరణ



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండల పీఏసీఎస్ చైర్మన్‌గా శుక్రవారం సుమర్ల సూరి బాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి ఎంతగానో సహ కరించిన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మికి, కొయ్యూరు మండల సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

# కామ్రేడ్ పాంగి నూకరాజు 6వ వర్ధంతి



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం బంగారంపేట భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ కామ్రేడ్ పాంగి నూకరాజు 6వ వర్ధంతిని శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు మాట్లాడుతూ పాంగి నూకరాజు రెండు సార్లు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాంగి నూకరాజు భార్య పాంగి రాజులమ్మ, కుమారులు, కుమార్తె, రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడ సత్యవేణి, మాదల సత్యనారాయణ, వియ్యపు నానాజీ, కస్తూరి రమేష్, పొటుకూరి దారమల్లేష్, మాతే సన్యాసిరావు, ఉల్లి దేవసుందర్‌భాయ్, తూర్రే రాఘవ గ్రామస్థులు పాల్గన్నారు.

# అంగన్వాడీ కేంద్రం పరిశీలన



అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ

రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో మారుతీనగర్లో అంగన్వాడీ కేంద్రాన్ని ఐసీడీఎస్ సీడీపీఓ డాక్టర్ తోట కనకదుర్గ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. అంగన్వాడీ కార్యకర్త వి.స్వాతిలక్ష్మి వద్ద వివరాలు సేకరించారు. రికార్డులు పరిశీలిం చడంతో పాటు చిన్నారుల హాజరుశాతంపై ఆరాతీశారు. కేంద్రం పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా ,శుక్రవారం సాయంత్రం 10 వ తరగతి చదివిన పేద విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ శిక్షణా కార్యక్రమం ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి వారి ప్రారంభించారు . ఈ కంప్యూటర్ క్షణా కేంద్రములో ఫండమెంటల్స్, ఎంఎస్ ఆఫీస్, ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, ఆపరేటింగ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ కాన్సెప్ట్‌లు మరియు ఆన్‌లైన్ పరీక్షలు కొరకు ఉత్తమ అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల విద్యార్థినులు 9643222666 నెంబర్ ను సంప్రదించ గలరని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# బుచ్చింపేటలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరంలో రెడ్ క్రాస్ సేవలు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు

రాజాం (విజయభాను న్యూస్) : స్థానిక శ్రీ జి సి ఎస్ ఆర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -1, 2 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం బుచ్చింపేట గ్రామంలో నిర్వహి స్తున్నారు. మూడవ రోజు కార్యక్రమం లో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు కొత్తా సాయి, పెంకి చైతన్య, ఎ. సత్యన్నారాయణ తదితరులు గ్రామంలో ప్రజలకు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లుకు ప్రథమ చికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గాయం అయినప్పుడు కట్టు కట్టటం,రక్తం కారినప్పుడు ఆపటం, సి పి ఆర్ చేయటం, వడదెబ్బ తగిలనపుడు చికిత్స చేయటం,కాలినగాయాలకు చికిత్స మరియు పాము కాటుకు చికిత్స చేయటం గురించి అన్ని విషయాలు కులంకాశంగా వివరించారు. అనంతరం..

కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం. పురుషోత్తం రావు, ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు కొత్తా సాయి, పెంకి చైతన్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్ రవీంద్ర కుమార్ మరియు గ్రామ ప్రతినిధి పిట్టా జగదీశ్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎన్ ఎస్ ఎస్ పి. ఓ లు టి. గోవిందరావు మరియు సి హెచ్ రవీంద్ర కుమార్ నిర్వహించారు.

# ఘనంగా శ్రీ నూకాలమ్మవారి నెల పండగ



భీమునిపట్నం, విజయబాను న్యూస్ : శ్రీ నూకాలమ్మ మహోత్సవములలో భాగముగా గురువారం నెల పండుగ ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గంట స్తభం స్టేజ్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ గ్రామాలలో అమ్మవారి పండగలు నిర్వహిం చడం వల్ల ప్రజలలో ఐక్యత పెరుగుతుందని అన్నారు. గ్రామస్థులు పండగలు సమైక్యంగా జరిపి బావి తరాలకి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం పండగ లో ఎటువంటి అవాంచ నీయ సంఘటనలు తలెత్త కుండ బందోబస్తు నిర్వహించిన సి ఐ లక్ష్మణ మూర్గి ని, సన్మానించారు.

అనంతరం దాతలు ఆదిమూలం నాగరాజు కొప్పల రమేష్ , అక్రమాని మంగరాజు ఎస్ ఐ లు హరీష్ పాపారావు, ఉత్సవ కమిటీ సభ్యులను ఎం ఎల్ ఏ అవంతీ శ్రీనివాసరావు సత్కరించారు. అనంతరం కమిటీ అద్యక్షులు వాసుపల్లి. ఎల్లాజీ రావు.(రంగ)ప్రధాన కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, కోశాధికారి కాసరపు ఎల్లాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నమ్మి శేషాద్రి యాదవ్, కోఆర్డినేటర్ ముమ్మిడి శెట్టి సునీల్ నూకాలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు భీమిలీ శాసన సభ్యులు ముత్తంశెట్టి. శ్రీనివాసరావును సత్కరించి అమ్మవారి ఫోటో ను అందజేశారు.

నెల పండగ సందర్భంగా పులి వేషములు, కోలాటం, తీన్మార్, లు ప్రదర్శన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో గంటా. నూకరాజు , కె ముత్యాలరావు, ఎం కృష్ణ , కాసరపు.నాగరాజు, సి హెచ్ గౌరి నాయుడు, ప్రకాష్, సంజీవరావు డి దుర్గా రెడ్డి, వై హరి, ప్రగడ చంటి తదితరులు పాల్గొన్నారు.

# పైడితల్లి ఆలయం వద్ద బాలబ్రహ్మానంద సరస్వతి ప్రవచనాలు



రాజాం (విజయభాను న్యూస్) :నైమిశారణ్య పీఠాధిపతి బాలబ్రహ్మానంద సరస్వతి శుక్రవారం రాజాం పట్టణంలో పోలిపల్లి పైడితల్లి ఆలయం వద్ద దేవీ భాగవత సారాంశాన్ని ప్రవచనరూపంలో వెల్లడించారు. భగవద్గీత గొప్పతనంతో పాటు ఆధ్యాత్మికత ఆవశ్యకాన్ని వివరించారు. హిందు ధర్మపరిషత్ ధర్మపథం కార్యక్రమంలో బాగంగా ఈకార్యక్రమం జరిగిందని ఈఓ బీవీ మాధవరావు తెలిపారు. తొలుత బాలబ్రహ్మా నందసరస్వతిని ఘనంగా ఆలయానికి ఆహ్వానించి గుడిలో పూజలు జరిపారు.

# వర్కింగ్ ప్రెసిడెంట్ అశాజ్యోతికి చిరు సత్కారము



పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘంలో మహిళ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట గా నియమితులైన చిట్టి మోజు ఆశాజ్యోతి ని శు క్రవారము మర్యాదపూర్వకంగా కలిసారు. అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నుంచి. జిల్లా సంఘ సభ్యులు అందరూ మర్యాద పూర్వకంగా కలిసి అమెకు చిరు.సత్కారాము చేసారు.

అనకాపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం యొక్క విధి విధానాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘానికి నాకు అవకాశంఉన్నంతవరకు సహాయ సహకారాలు అందిస్తానని అలాగే పెద్ద ఎత్తున మహిళలందరినీ కూడా ప్రోత్సహిస్తానని ఆశాజ్యోతి తెలియజేసారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దిమిలి రాజేష్ , సలహా సంఘ సభ్యులు వరహాలు,అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ బిల్లాకుర్తి సత్యనారాయణ, జిల్లా యువజన నాయకులు రాజు,కోటపాడు మండల అధ్యక్షులు మహేష్, అనకాపల్లి మండల అధ్యక్షులు మద్దతు కోటేశ్వరరావు, తారకరామా కాలనీ సంఘ అధ్యక్షులు ప్రకాష్, తారకరామా కాలనీసంఘ కోశాధికారి కటకం శ్రీను, చౌడువాడ సంఘ గౌరవ అధ్యక్షులు గంగులు కుర్తి సూర్య ప్రకాష్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏయూ లీగల్ కన్సల్టెంట్ గా సతీష్



విశాఖపట్నం (విజయభాను న్యూస్ : ఆంధ్ర విశ్వ విద్యాలయం లీగల్ కన్సల్టెంట్ గా ప్రముఖ న్యాయవాది సత్య వరపు సతీష్ నియమితులయ్యారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులను ఆయన ఏయు ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి నుంచి అందుకున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అవసరమైన ఎఫిడవిట్లు తయారు చేయడానికి, ఎంక్వైరీ ఆఫీసర్‌గా, లీగల్ కన్సల్టెంట్ గా వర్సిటీ కోరిన సందర్భంలో న్యాయపరమైన సూచనలు సలహాలను సతీష్ అందిస్తారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం నిపుణులైన న్యాయవాదులను ఎంపనెల్మెంట్ చేయడం జరుగుతుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంపానల్మెంట్ జాబితాలో లీగల్ కన్సల్టెంట్ గా సత్య వరపు సతీష్ ను చేర్చడం జరిగింది. ఈ సందర్భంగా సతీష్ ను పలువురు న్యాయవాదులు అభినందించారు.

# మండే ఎండలో జాగ్రత్తలు తీసుకుందాం



విశాఖపట్నం : విజయబాను న్యూస్ : అప్పుడే ఎండలు సుర్రు మంటున్నాయి సముద్ర తీర ప్రాంతం కావడంలో విశాఖ వాసులకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవి లో ఎండ బారిన పడకుండా ఉపసనము పొందవచ్చును. సూర్యుడి నుంచి వచ్చే ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి ముఖ్యంగా సిటీలో సిగ్నల్స్ పాయింట్ అధికంగా ఉంటాయి కనీసం రెండు మూడు నిమిషాలు సమయం పడుతుంది కాబట్టి కొద్దిగా జాగ్రత్తగా ఉండాలి గొడుగు టోపీ సన్ క్రీమ్ లోషన్స్ ఉప యోగించండి మీరు చిన్నపిల్లలను వీలైనంతవరకు బయటకి తీసుకు వెళ్ళకండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది మీరు బయటకు వెళ్లేటప్పుడు నల్లటి వస్త్రాలు కాకుండా తేలికపాటి దుస్తులు ధరించడం మంచిది తప్పనిసరిగా వాటర్ బాటిల్ ఓ ఆర్ ఎస్ లిక్విడ్ తీసుకు వెళ్ళండి.

# గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయమని కోరుతూ వైవి.సుబ్బారెడ్డికి వినతి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము తాణాం గ్రామంలో దాతలు సహ కారముతో శ్రీ గాధాలమ్మ అమ్మవారి గుడి పునఃనిర్మాణము చేపట్టామన్నారు.గుడి నిర్మాణము అర్ధికసహయం కోరుతు శుక్రవారము టిటిడి చైర్మన్ వైవిసుబ్బారెడ్డికి పరవాడ జడ్పిటిసి పియస్ రాజు అద్వర్యంలో వినతిపత్రమును గాధాలమ్మ వాషెర్ మెన్ కో-అపరేటివ్ సొసైటీ అద్యక్షులు అడ్డూరి శ్రీనువాసురావు అందజేశారు.

# సన్ గ్రీన్ సేవలను కొనియాడిన అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవత్సవ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పజలకు నిరంతరం ఏదో ఒక రూపంలో సేవలు అందించడం అభినందించదగ్గ విష యమని అల్లూరి సీతారామరాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవత్సవ్ అన్నారు. సూర్య ఉత్సవ కమిటీ, సన్ గ్రీన్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కర్రి సూర్యనారాయణ ద్వితీయ వర్ధంతి సందర్భంగా అరకులో సేవా కార్య క్రమాలను నిర్వహించాయి. సేవా కార్య క్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరా లను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవ్ ప్రారంభించారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ సహ కారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవత్సవ మాట్లా డుతూ సన్ గ్రీన్, సూర్య ఉత్సవ కమిటీలు చేస్తున్న సేవ కార్యక్రమాలను ప్రశంసించారు. మారుమూల ప్రాంతాల ప్రజ లకు సైతం సేవా కార్యక్రమాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సన్ గ్రీన్ సంస్థ సీఈవో శృతి మాట్లాడుతూ తన తండ్రి సూర్యనారాయణ తృతీయ వర్ధంతి సందర్భంగా సేవ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన తండ్రి చూపిన బాటలోనే తరచూ తన వంతు సహా యంగా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో తన శక్తి మేరకు మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, రోటరీ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సన్ గ్రీన్, సూర్య ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## రంజాన్ మాసంలో శుభ పరిణామాలు!

ఇరాన్, సిరియా ప్రతినిధులు సౌదీ అరేబియా గడ్డ మీద అడుగు పెట్టటం, అదీ ఒకే రోజున. కొద్ది నెలల క్రితం వరకు ఇది ఊహకే అందని అంశం. ఇది కలా నిజమా అని అనేక మంది ఆశ్చర్యపోతున్నారు. నిజమే చైనా మధ్యవర్తిత్వంలో నెల రోజుల క్రితం ఇరాన్-సౌదీ అరేబియా మధ్య కుదిరిన ఒప్పందం ఊరికే ప్రకటనలకే. ఒక్క అడుగైనా ముందుకు సాగదని, ప్రచారానికే పరిమితం అంటూ పశ్చిమ దేశాల మీడియా శాపనార్ధాలు పెట్టింది. దీనికి భిన్నంగా నెల రోజుల్లోగానే ఫలితాలను ఇస్తున్నట్లు కనిపించటం అరబ్బు, పశ్చిమాసియాలో శాంతిని కోరుకొనే వారికి సంతోషం...పుల్లలు పెట్టేవారికి విషాదంగా మారటంలో ఆశ్చర్యం లేదు. అందునా ముస్లింలు ముఖ్యమైనదిగా భావించే రంజాన్ మాసంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు సహజంగానే అమెరికా, దాని తొత్తు ఇజ్రాయెల్ వంటి కొన్ని దేశాలకు రుచించటం లేదు.

తమ ప్రతినిధి వర్గం రియాద్ (సౌదీ అరేబియా రాజధాని) గడ్డ మీద అడుగుపెట్టినట్లు బుధవారంనాడు ఇరాన్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఎర్ర సముద్ర తీర సౌదీ నగరమైన జెడ్డాకు పన్నెండు సంవత్సరాల తరువాత తొలిసారిగా సిరియా విదేశాంగ మంత్రి వచ్చినట్లు సౌదీ ప్రకటించింది. దీర్ఘకాలంగా కొనసాగుతున్న సిరియా, ఎమెన్ సంక్షోభ పరిష్కారానికి దోహదం చేసే పరిణామాలకు ఇది సంకేతంగా భావిస్తున్నారు. సౌదీ-సిరియా మంత్రులు సిరియా సమస్యకు ఒక రాజకీయ పరిష్కారం కనుగొనే దిశగా చర్చలు జరిపారు. ఈ పరిణామం తిరిగి సిరియా అరబ్బు ప్రపంచంలోకి అడుగుపెట్టటంతో పాటు తటస్థ పాత్రను పోషిస్తుందని సౌదీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య ఐక్యత, భద్రత, సిరియా భద్రత గురించి చర్చించటంతో పాటు ఇరుదేశాలు దౌత్య సంబంధాలతో పాటు విమాన సర్వీసులను కూడా పునరుద్ధరించాలని నిర్ణయి ంచాయి. వచ్చే నెలలో జరిగే అరబ్ లీగ్ సమావేశానికి సిరియా అధినేత బషర్ అల్ అసాద్ రాకకు వీలు కల్పించేందుకు శుక్రవారం నాడు జెడ్డాలో లీగ్ ప్రతినిధుల సమావేశం జరగనుంది. దాని కంటే ముందే సిరియా మంత్రి సౌదీ వచ్చాడు. రియాద్‌లో ఇరాన్ రాయబార కార్యాలయంతో పాటు జెడ్డాలో కాన్సులేట్ జనరల్ ఏర్పాటు గురించి ఇరాన్ ప్రతినిధి వర్గం చర్చిస్తున్నది. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీమ్ రైసీ తమ దేశ పర్యటనకు రావాలని సౌదీ ఆహ్వానం పంపింది. అలోగా ఇవన్నీ పూర్తవుతాయి.

ఎమెన్ అంతర్యుద్ధంలో ఇరాన్ మద్దతు ఉన్న హైతీ తిరుగుబాటుదార్లను అణచేందుకు గత ఎనిమిది సంవత్సరాలుగా ఇతర దేశాలను కలుపుకొని సౌదీ అరేబియా మిలిటరీ జోక్యం చేసుకుంటున్నది. ఇప్పుడు దానికి కూడా తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. రాజధాని సనాతో సహా అత్యధిక ప్రాంతాలను తమ ఆధీనంలోకి తిరుగుబాటుదార్లు తెచ్చుకున్నారు. సౌదీ రాయబారి సనా వెళ్లి తిరుగుబాటుదార్లతో చర్చలు జరిపి పదవీచ్యుతులైన పాలకులతో ఒక రాజకీయ పరిష్కారం కుదిర్చే పనిలో వున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగిస్తున్న మిలిటరీ చర్యలను నిలిపేసి తన ఆర్థిక వ్యవస్థను చక్కబరుచుకోవాలని సౌదీ నిర్ణయించుకుంది.

ఈ పరిణామాల పూర్వరంగంలో అమెరికా ఎత్తుగడలో భాగంగా ఇజ్రాయెల్ గత కొద్ది రోజులుగా సిరియా ఇతర ప్రాంతాల మీద దాడులకు తెగబడుతోంది. సిరియాలో ఫిబ్రవరి ఆరున సంభవించిన భూకంప బాధితులకు ఇరాన్ పంపుతున్న సాయాన్ని మిలిటరీ పరికరాలు, ఆయుధాలు అందచేయటంగా పెద్ద ఎత్తున అసత్య ప్రచారం చేసింది. దీన్ని సాకుగా చూపి ఇజ్రాయెల్ సిరియా లోని అలెప్పో విమానాశ్రయం, అల్‌దాబ్ వైమానిక కేంద్రంపైనా దాడులు చేసింది. పశ్చిమాసియా, అరబ్బు ప్రాంతాల్లో జరుగుతున్న పరిణామాలు అమెరికాకు మింగుడు పడటం లేదు. వివిధ దేశాల్లో ఉన్న ఇజ్రాయెల్ బాధిత పాలస్తీనా హమాస్ వంటి తిరుగుబాటు బృందాలు, శక్తులకు ఇటీవలి కాలంలో ఇరాన్ పెద్ద ఎత్తున అండదండగా ఉంది. సౌదీతో సర్దుబాటు కుదిరినందున రానున్న రోజుల్లో మరింతగా కేంద్రీకరించవచ్చు. దీనికి తోడు చైనా, రష్యా ప్రభావం పెరగటాన్ని అమెరికా సహించటం లేదు. సౌదీ-ఇరాన్ ఒప్పందాన్ని మొక్కుబడిగా మంచిదేగా అని వర్ణించింది. రానున్న రోజుల్లో ఏదో ఒక సాకు చూపి ఇజ్రాయెల్ ద్వారా మరిన్ని దాడులకు తెగబడినా ఆశ్చర్యం లేదు.

# జెమ్మాలజీ లో మనోజ్ కు గౌరవ డాక్టరేట్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖకు చెందిన ప్రముఖ జెమ్మాలజిస్ట్ ఎస్.మనోజ్ కుమార్ కు ఇంటర్నేషనల్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ డాక్టరేట్ ప్రధానం చేసింది. సింగపూర్ - పెనాంగ్ రాయల్ కరిబియాన్ క్రూజ్ లో ఈ నెల 17 నుంచి నాలుగు రోజులు ప్రపంచ ఆస్ట్రోలాజికల్ సెనెట్-2023 జరిగింది. ప్రపంచం లోని వివిధ దేశాలకు చెందిన జెమ్మాలజిస్ట్ లు, జ్యోతిష్యులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో జెమ్మాలజీలో పరిశోధన చేసిన మనోజ్ కుమార్ కు ఫెడరేషన్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది.

# ముస్లిం కుటుంబాలకు అండగ గరే గురునాథ్



మధురవాడ (విజయభాను న్యూస్) : కులమతాలకు అతీతంగా ప్రజా సేవలో తనకంటూ ఓ ముద్ర వేసుకొని దూసుకుపోతున్న గరే గురునాథ్, రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందించి మరందరికో ఆదర్శంగా నిలిచారు. ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కోరాడ రాజబాబు హాజరై కేకే క్యూట్ చేసి కార్యక్రమాని ప్రారంభించారు. మహా విశాఖ 6వ వార్డు పరిధి పీఎంపాలెం లో గల గాయత్రి నగర్ లో నివాసం ఉంటున్న సుమారు 50 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ వేల కె.వి.ఆర్ క్యాటరింగ్ అధినేత, పార్లమెంటరీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరే గురునాథ్ అండగా నిలిచి శుక్రవారం నిత్యవసర సరుకులు(5 కేజీలు బియ్యం, పంచదార, గొదిమపిండి, సేమియా, జీడిపప్పు, కిస్మిస్సు) అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామ్రాస్యానికి ప్రతీకగా ఉన్న రంజాన్ పండగను ఆ అల్ల ఆశీస్సులతో ప్రతి ఒక్క ముస్లిం సోదర కుటుంబాలు ఉత్సాహంగా జరుపుకోవాలని కోరారు. అనంతరము గురునాథ్ మాట్లాడుతూ రంజాన్ పండగను ఆనందంగా జరుపుకోవడానికి ప్రతి ఏటా ఈ విధంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందిస్తున్నానని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పండగలకు తోఫాలు అందించేవారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అందుకే పార్టీలకు, కులమతాలకు అతీతంగా నిత్యవసరాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 6 వార్డ్ టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పి.ఎస్.నాయుడు, జి.ఆనందబాబు, సన్యాసిరావు, నాగేశ్వరరావు, రెడ్డి సత్యనారాయణ, బలరాం, సర్వదేవుళు ్ళ, గిరి, బబ్బెలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థికాభివృద్ధి సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

## 45వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వార్డు నరసింహనగర్ సచివాలయం 1086254 లక్ష్మీనారాయణ పురం-2 ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు,45వార్డు కార్పొరేటర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ తో కలిసి పర్యటించారు.ఈ కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని, రాష్ట్రంలో పారదర్శక ,విలువలు, విశ్వసనీయతతో కూడిన పాలన సాగుతోందని, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు, వై.యస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 45వార్డు ఇంచార్జ్ పైడి రమణ,డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు,యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ యం.సునీల్, ఎయిర్పోర్ట్ అడ్వైజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్,డైరెక్టర్లు రాయుడు శ్రీను,నూకరాజు, 45వార్డు నాయకులు హరిపట్నాయక్, ఆది లక్ష్మి,సన్నీ,దుర్గా, నాయుడు,నేపాల్ శ్రీను,నాని,నాగరాజు,సువర్ణ,చిన్నారవు,జోగినాయుడు,సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి, బి.గోవింద్,కె.చిన్నా,గురువోజి,పావని,సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడికి వేద పండితులు ఆశీర్వాదం



యానం కేంద్రపాలిత ప్రాంతం యానం నియోజకవర్గం పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు చెన్నైలో రోడ్డు ప్రమాదం అనంతరం గురువారం నాడు ఇంటికి చేరుకున్నారు. ఈ ప్రమాదం విషయం తెలుసుకున్న పలువురు మల్లాడి ఇంటికి వస్తున్నారు. ఈ నేపద్యంలోని యానంలో వేద పండితులు అందరూ కలిసి మల్లాడి నివాసంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మల్లాడి కృష్ణారావునువేద మంత్రాలతో ఆశీర్వదించి నిండు నూరేళ్ల వర్ధిల్లాలంటూ వేదమంత్రాలు నడుమ ఆశీర్వాదం చేశారు.

# జగన్ ప్రభుత్వానికి రోజులు మాత్రమే ఉన్నాయి

- లోకేష్ పాదయాత్ర చూసి అధికార ప్రభుత్వంకు చెమటలు పడుతున్నాయి
- లోకేష్ పాదయాత్రకు రోజురోజుకు ప్రజాదారణ పెరుగుతోంది.
- సీఎం జగన్ ఢిల్లీ టూర్ వివరాలు ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు
- యువగలం పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు
- మాజీ మంత్రి, ఉత్తరం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం (విజయభాను న్యూస్): జగన్ ప్రభుత్వానికి రోజులు మాత్రమే ఉన్నాయని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి హర్షాతిరేకాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంటా విలేకరులతో మాట్లాడుతూ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయాలనుకోవడం మహోన్నత లక్ష్యమని పేర్కొన్నారు. మండుటెండలో వడగాల్పులు కూడ లెక్క చేయకుండా ప్రజల కోసం లోకేష్ పాదయాత్ర చేయడం ఆనందదాయకం అని అన్నారు. పాదయాత్రను ఆపటానికి ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిందని, ప్రజలు పాదయాత్రకి బ్రహ్మ రథం పడుతుండటంతో ప్రభుత్వం వెనక్కి తగ్గిందని అన్నారు. పాదయాత్రతో లోకేష్ పరిపూర్ణ నాయకుడుగా ప్రజల్లో తిరుగుతున్నారని అన్నారు. మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి సౌండ్ లేకుండా రౌండ్ వేసారని అన్నారు. జగన్ ఇంటికి వెళ్లిపోవడానికి 350 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు ఏ ముఖ్యమంత్రి అయిన డిల్లీ వెళ్లి వస్తే తప్పనిసరిగా విలేకరుల సమావేశం పెట్టి ఆ వివరాలు వెల్లడించేవారు కానీ జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు చాలాసార్లు డిల్లీ వెళ్లి వచ్చారు గాని ఇంతవరకు ఎటువంటి ప్రశ్నలు పెట్టకపోవడం గమనించవలసిన విషయమని పేర్కొన్నారు. విశాఖలో దశపల్లా, సి బి సి యన్ సి భూములు, యన్ సి సి భూములు, హాయగ్రీవ భూములు, రామానాయుడు స్టూడియో పైన లే అవుట్ గురుంచి సీఎం జగన్,మంత్రి అమర్నాధ్ లు ముందు సమాధానం చెప్పండని గంటా డిమాండ్ చేశారు.

ముందు విశాఖ ప్రజలకు భరోసా కల్పించండి

ఆ తర్వాత రాజాధాని కోసం మాట్లాడాలి, సీత కొండకు ఎస్సార్ వ్యూ పాయింట్ గా పేరు మార్చడం దురదృష్టకరం ఈ ప్రాంత మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది పేరు మార్పు వెనక్కి తీసుకోవాలి పేరు పెట్టాలనుకుంటే జాతీయ స్థాయి ప్రముఖుల పేర్లు పెట్టాలి కాని ఈవిధంగా దిగజారిపోకుడదు అని అన్నారు. లోకేష్ పాదయాత్ర జగన్ పాదయాత్ర లాంటిది కాదుఅని ఎద్దేవా చేశారు. కోర్టుకు వెళ్ళినప్పుడు, ఇంటికెళ్లినప్పుడు పాదయాత్ర కి విరామం ఇచ్చేవారు కాని లోకేష్ పాదయాత్ర మాత్రం ఎటువంటి విరామం లేకుండా పాదయాత్ర చేస్తున్నారని అన్నారు.జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీతో పొత్తుకు టీడీపీ వెంపర్లాడుతుందని జి వి యల్ అనడం సరికాదు అని చెప్పారు. అసలు మీ ఓట్ శాతం ఎంతో తెలుసుకుని మాట్లాడండి ముందు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి చెయ్యండి అని హితవు పలికారు. స్టేట్ గవర్నమెంట్ వాటా ని ఒక్కరోజులా అమ్మేస్తారు.గంగవరం పోర్ట్ అలానే అమ్మేశారు.అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయొద్దు అని ఘాటుగా చెప్పారు. ఈ ఒ ఐ లో స్టేట్ గవర్నమెంట్, ప్రయివేటు వాళ్ళు వెళ్లడం సరికాదన్నారు.స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం మెడలు వంచే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలి,మాకు టివి, పేపరు లేదని అనడం ప్రజల్ని మోసం చెయ్యడమే.భారతి రెడ్డి జగన్ భార్య అయినప్పుడు సాక్షి టివి, పేపర్ ఎవరిది ప్రభుత్వం బయపెట్టడంతో కార్మిక సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు చెయ్యలేదు.రాజీకీయ లబ్ధికోసం ఇష్టానుసారంగా మాట్లాడి పరువు తీసుకోవద్దని అన్నారు.

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సెప్టెంబర్ లో విశాఖలో కాపురం పెడతా అని జగన్ అనడం విడ్డూరంగా ఉంది,

ఎన్ని కాపురాలైనా పెట్టుకోఎక్కడైనా పెట్టుకో మాకు అభ్యంతరం లేదు అని వ్యంగ్యంగా అన్నారు అన్నారు.సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి నజీర్ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ చిక్కాల విజయబాబు పాల్గొన్నారు.

# రాజాం టౌన్ సీఐకి ఎస్పీ అభినందన



సీఐని అభినందిస్తున్న జిల్లా ఎస్పీ.

రాజాం (విజయభాను న్యూస్) : గత నెలలో రాజాం పరిధిలో సంతకవిటి మండలానికి చెందిన ఒక వ్యక్తికి చెందిన చోరికి గురైన రూ. 2 లక్షలు నగదును రికవరీ చేయడంతో పాటు దొంగలను త్వరితగతిన పట్టుకుని కోర్టులో హాజరపరిచినందుకు రాజాం పట్టణ సీఐ రవికుమార్ ను జిల్లా ఎస్పీ దీపికా అభినందించారు.

గత నెలలో రాజాం స్టేట్ బ్యాంకులో రెండు లక్షల రూపాయలు అమౌంట్ విత్ డ్రా చేసి తన యొక్క బండి డిక్కీలో పెట్టి షాపింగ్ వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన యొక్క అమౌంట్ను దొంగలించినట్టు వచ్చినట్లు ఆ యొక్క దొంగతనం కేసును పోలీసులు త్వరితగతిన చేధించారు. రాజాం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న క్రైమ్ సిబ్బంది, సీఐ సలహాలుతో సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను కనుక్కొని ఈనగదే కాకుండా కొత్తవలసలో కూడా 5 లక్షల రూపాయలు ఇదే తరహా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఈ రెండు దొంగతనాలుకు సంబంధించిన దొంగలను నగిరి ప్రాంతంలో కనుక్కొని ప్రత్యేకంగా ఇక్కడి టీం వెళ్లి వారి వద్ద నుండి నగదు వసపరుచుకొని, దొంగలను అరెస్ట్ చేశారు. బాధితులను నగదును అందించారు. కేసును వేగంగా పరిష్కరించినందుకు రాజం సిఐతో పాటు క్రైమ్ సిబ్బంది సుగుణాకర్ సత్యమ నాయుడు శ్రీరాములు శ్రీనులను అభినందించి ప్రశంసా పత్రాలు ఎస్పీ అందించారు.

### జిల్లా టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా

# కొర్రాయి నాగార్జునరావు నియామకం



టిఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున రావు

గాజువాక (విజయభాను న్యూస్ ): విశాఖ జిల్లా టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శిగా కొర్రాయి నాగార్జునరావు నియమితు లయ్యారు. శుక్రవారం గాజువాక పార్టీ ఆఫీసులో జరిగిన జరిగిన సమావేశంలో నూతనంగా విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధ్యక్ష కార్యదర్శులను ప్రకటించడం జరిగింది. నియోజకవర్గంలోని అగనంపూడి ప్రాంతంలో నివాసం ఉంటూ నావెల్ డాక్ యార్డ్ లో విధులు నిర్విహిస్తున్న కొర్రాయి నాగార్జున రావును టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గా నియమించడం పట్ల అభిమానులు, స్నేహితులు, తెదేపా శ్రేణులు, తోటి కార్మికులు,యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిఎన్టియుసి అధ్యక్షుడిగా నక్క లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా కొర్రాయి నాగార్జున రావును నియమించినట్లు మాజీ శాసనసభ్యులు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ నూతనంగా నియమించబడిన అధ్యక్ష కార్యదర్శులు కార్మికులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు పరిష్కరిస్తూ భద్రత కల్పించాలని, టిఎన్టియుసిని బలోపేతం చేయాలని కోరారు. పలు కంపినీ లో పని చేస్తున్న అసంఘటిత కార్మికులను వారి సమస్యలను చెప్పుకోవడానికి సరైన వేదిక లేనందున, వారికి అండగా ఉండే విధంగా ఒక ఆఫీసును ఏర్పాటు చేసుకోవాలని, వారి కష్టాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసేటట్లు పని చేయాలని తెలియజేశారు. ప్రస్తుతం అధికార ప్రతినిధిగా ఉన్న కొర్రాయి నాగార్జున రావు ను ప్రధాన కార్యదర్శిగా నియమించమని రాష్ట్ర టిఎన్టియుసి అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాం రాజుని కోరడం జరిగిందని అన్నారు. ఎప్పుడూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇతర యూనిట్లకు ఇవ్వడం జరిగేదని, ఇప్పుడు అతిపెద్ద రక్షణ రంగ సంస్థ అయిన డాక్ యార్డ్ ,తూర్పు నావికాదళ సివిల్ ఎంప్లాయిస్ ప్రతి నిధులుగా, వర్క్స్ కమిటీలుగా, యూనియన్ మెంబర్లుగా, రాణిస్తున్న మన టిఎన్టియుసి విభాగానికి ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం ఎంతో అవసరం, ఆనంద దాయకం అని అన్నారు. ఈ సమావేశంలో ఈస్టర్న్ నావల్ కమాండ్ టిఎన్టియుసి అధ్యక్ష కార్యదర్శులు, దాడి జగదీశ్వరరావు సిహెచ్ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాదరావు, రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర నాయకులు విల్లా రామ్మోహన్ కుమార్ , లెనిన్ బాబు, ప్రస్తుత అధ్యక్షులు నక్క లక్ష్మణ్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కొర్రాయి నాగార్జునరావు మాట్లాడుతూ తనకు ఈ పదవితో మరింత భాద్యత పెరిగిందని, కార్మిక సంక్షేమంకోసం కృషి చేస్తానని, ఈ పదవి తనకు రావడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలను తెలియజేసారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలు నాయుడు,రాష్ట్ర నాయకులు గంతకొరు అప్పారావు, 85వ వార్డు అధ్యక్షులు కర్రి దశంద్ర, బిసి సెల్ అధ్యక్షులు సింగిడి సింహాచలం, పుక్కల కృష్ణ, వివిధ కమిటీల నాయకులు, టిఎన్టియుసి నాయకులు పి ఎం ఎల్ నాయుడు, నూకరాజు, మహాలక్ష్మి నాయుడు, శివ, రంగారావు, నాగేశ్వరరావు, నానాజీ, అప్పారావు, శ్రీను, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో చలివేంద్రం ప్రారంభించిన

### శ్రీ గాయత్రీ ట్రస్టు సభ్యులు కొణతాల శ్రీనివాస్




విశాఖపట్నం, విజయభాను న్యూస్ : శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధి 38వ వార్డు రీడింగ్ రూమ్ వద్ద శుక్రవారం వేసవి కారణంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కొణతాల అప్పారావు గారి జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ గాయత్రి దేవి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాస్ చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ట్రస్ట్ సభ్యులు సిహెచ్ వెంకటేశ్వరరావు, కొయ్య రామకృష్ణ, పిల్లి నూకరాజు, నరేష్ తదితరులు పాల్గొని మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క ట్రస్ట్ 2008వ సంవత్సరంలో ప్రారంభించామని, మా ట్రస్ట్ ద్వారా మెడికల్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ, అలాగే పేద విద్యార్థులను చదివించడం, వస్త్ర దాన కార్యక్రమాలు, సమాజానికి సేవ చేస్తున్న ఎంతోమందికి సన్మానం కార్య క్రమాలు నిర్వ హించుకుంటూ వస్తున్నాము అందులో భాగంగానే వేసవిని దృష్టిలో ఉంచుకొని దక్షిణ నియో జక వర్గం పరిధిలో గల ప్రతి వార్డులోను, ప్రతి ముఖ్య మైన జంక్షన్ లోనూ చలివేంద్రా లను ప్రారంభిస్తామని ఈ కార్యక్రమా లకు సహకరిస్తున్న ట్రస్ట్ సభ్యు లందరికీ ఈ సందర్భంగా ధన్య వాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమం వైకాపా తోనే

### - ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక (విజయభాను న్యూస్): అభివృద్ధి సంక్షేమం వైకాపా తోనే

అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం జీవీఎంసీ 69వార్డ్ లో సుమారు రూ 80లక్షల తో చేపట్టిన పైప్లైన్స్ ,వీధి దీపాలు, సి సి రోడ్లు ను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి,వైకాపా నాయకులు, కార్యకర్తలు జీవీఎంసీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్, బేస్ కోర్ట్ లు ప్రారంభం చేసిన జి.యస్.రామ్మోహన్





పరవాడ (విజయభాను న్యూస్) : అంతర్జాతీయ స్థాయి లో ప్రాచుర్యం పొందిన సాఫ్ట్ బాల్, బేస్ బాల్ క్రీడలను సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో జి. యస్. రామ్మోహన్ (ఎడిటర్ %దీదీజ% న్యూస్ తెలుగు ) చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది..ఈ కార్యక్రమం లో అతను మాట్లాడుతూ...ఈ విద్యా సంస్థలో సంపూర్ణ విద్యకు అవసరం అయినట్టు ఎక్కడా లేనివిధంగా 15రకములు అయినా క్రీడలలో నిష్ణాతులైన శిక్షకులు ద్వారా తర్ఫీదు ఇవ్వడం అన్నది ఒక దృఢ సంకల్పం గల వ్యక్తులు మాత్రమే చేయగలరు అని ...అంతటి దృఢ సంకల్పం తో ఇన్ని క్రీడలను ప్రోత్సహిస్తున్న పాఠశాల చైర్మన్ పి.సూర్య నారాయణరెడ్డి గారికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా ఉపయోగించు కోవాలి అని కోరారు. అనంతరం సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి. సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి యొక్క పరిపూర్ణమైన అభివృద్ధి క్రీడలతో ముడిపడి ఉన్నది అని అందులకు నిరంతరం ఉన్నతమైన ప్రమాణాలతో కూడిన సదుపాయాలు చేకూర్చుటకు వెనుకాడమని ఈ విద్య సంస్థలో ప్రతి విద్యార్థి తప్పని సరిగా ఒక ఆటలో ప్రావీణ్యం సంపాదించాలి అని మానసిక, శారీరక ఆరోగ్య బాధ్యత విద్య సంస్థ తీసుకొంటే ఆరోగ్యకరమైన భావితరం మనం చూడగలమని తెలిపారు.ఈ కార్యక్రమం లో సంస్కృతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి, సీఈఓ కె. నిశాంత్,స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధు బాబు కోచ్ లు బి. రాజేష్ కుమార్,మనీష్, బషీర్, మరియు జాతీయ స్థాయి ఆటగాళ్ళు హరీష్, భాస్కర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా కంఠక పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభం

### – వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో నడుస్తున్న ప్రజా కంఠక పాలనకు కౌంట్ డౌన్ ప్రారంభమైందని ఆనందపురం మండలం వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకి ఎప్పుడెప్పుడు చరమగీతం పాడుదామని ప్రజలు వేచి ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ తెలుగుదేశం పార్టీ పూర్తిస్థానాలు కైవసం చేసుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తధ్యమని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ద్వారా మళ్లీ రాష్ట్రంలో రామరాజ్యం ఏర్పడుతుందని, పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందుతాయని నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు . రాష్ట్రంలో పథకాలు పేరట రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ముంచారని, ప్రభుత్వం అవలభిస్తున్న ప్రజా వ్యతరేక విధానాలే ఆ పార్టీ వినాశనానికి సోపానాలుగా మారుతాయన్నరు. మళ్ళీ చంద్రబాబు నాయుడు రాకతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, కేవలం చంద్రబాబు నాయుడు వలనే రాష్ట్రం పురోగతి చెందుతుందన్న విషయాన్ని ప్రజలు గమనించారని తెలిపారు. ఒకవైపు పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువ గళం పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్ర నేటికి 1000 కిలోమీటర్లు పూర్తిచేసుకుని ఖండ ప్రజాధరణ పొందుతున్నారని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు . మాజీ మంత్రి వుత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి ఉత్తరాంధ్ర కంచు కోటలా తయారైందని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

# మారుతీనగర్ లో మా నమ్మకం నువ్వే జగన్



మారుతీనగర్ లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న పొట్నూరు లక్ష్మణరావు తదితరులు.

రాజాం (విజయభాను న్యూస్) : పట్టణంలో మారుతీనగర్ 4వ లైన్ లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సీపీ రాజాం పట్టణ నాయకులు పొట్నూరు లక్ష్మణ రావు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందించారు. నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. సర్వేనిర్వహించి వివరాలు సేకరించారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ నినాదాలు చేశారు. ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయ వాది బూరాడ అప్పల నాయుడు, వైఎస్ఆర్ సీపీ నాయకులు కెంబూరు నారాయణరావు, గోకవలస చిన్నం నాయుడు, వలంటీర్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాడి ఇంటికి ప్రముఖుల రాక





యానం, విజయభాను న్యూస్ : కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజవర్గం చెన్నై రోడ్డు ప్రమాదం తర్వాత తన స్వగృహం చేరుకున్న మల్లాడికి ఆంధ్ర మరియు పుదిచ్చేరిలో ఉన్న పలువులు రాజకీయ నాయకులు మర్యాదపూర్వకంగా పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావును కలుసుకున్నారు.

ఈ నేపథ్యంలో...

జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. కలుసుకున్న వారిలో పుదుచ్చేరి సంబంధించి ఎమ్మెల్యేలు, అమలాపురం ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, తాళ్లరేవు మండల జడ్పిటిసి, దొమ్మేటి సామ్యూల్ సాగర్, విశ్రాంతి ప్రాంతీయ పరిపాలనాధికారి, దవులూరు సుబ్రహ్మణ్యేశ్వరావు, సుంకర పాలెం సర్పంచ్టిల్లపూడి నాగేశ్వరరావు, అపోలో న్యూరో సర్జన్ ఎన్ వి కిరణ్ కుమార్, యానం, ప్రాంతీయ పరిపాలన అధికారి, మునిస్వామి ఎస్పీ రఘునాయిగన్, తదితర జిల్లాలోని ప్రముఖులు మల్లాడి ఇంటికి చేరుకుంటున్నారు.

# ఏ బి వి పి ఉచిత శిక్షణ తరగతులు పోస్టర్ ఆవిష్కరణ



భీమునిపట్నం : విజయబాను న్యూస్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) ఆధ్వ ర్యంలో మే 1 నుంచి తగరపువలస,చిట్టివలస జ్యూట్ మిల్,బొగ్గు రోడ్డు శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి దగ్గర శ్రీ క్రిష్ణ జూనియర్%ు%డిగ్రీ కాలేజ్ లో కంప్యూటర్ %ు% స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తుందని,ఈ నెల 24,25,26 తేదీలలో జాయినింగ్ అప్లికేషన్ నింపవలసిందిగా ఏ బి వి రాష్ట్ర ఎస్ ఎఫ్ డీ కో కన్వీనర్ లొడగల అచ్చిబాబు తెలిపారు .ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా డి ఎల్ డి చైర్మన్ బీ మిలీ జెడ్పీ టి సి గాడు వెంకటప్పుడు చేతులు మీదగా పాంప్లేట్ విడుదల చేసారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ బి వి పి వారు విద్యార్థి సమస్యలు పై పోరాడుతూ,పలు రకాల సేవా కార్యక్రమాలు,ఉచిత వైద్య శిబిరాలు,శ్రమానుభవ శిబిరాలు,ఉత్తమ విద్యార్థి అభినందన సభలు,ఉచిత భోధన తరగతులు ఇలా చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వేసవిలో పిల్లలు సమయం వృద్ధా చేయకుండా ఈ యొక్క అవకాశాన్ని విద్యార్థులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి .శంకర్, ఎల్ .మహేష్, బి.రామకృష్ణ, ఎం వినయ్ తదితరులు పాల్గొన్నారు.వివరాలకు సంప్రదించాల్సినవారు:–

లొడగల అచ్చిబాబు 9908116816
మహేష్ 7386996808
రాజేష్9381154587

## బోయ వాల్మీకి ,బొంతియూ (బీసీ-ఏ) కూలకు చెందిన వారికి ఎస్టి జాబితాలోకి రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానం వ్యతిరేకించి రద్దు చేయాలి

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు..



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్..పాడేరు.. : రాజమండ్రి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్టం బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు శ్రీ సోము వీరాజు అధ్యక్షన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా కేంద్ర విదేశాంగ వ్యహారాల సహా మంత్రివర్యులు మరియు బీజేపీ రాష్ట్ర ఇంచార్జ్ మురళీధరరావు,కేంద్ర మాజీ మంత్రి ధగుభాటి పురుం దేశ్వరి, రాష్ట్ర కో ఇంచార్జ్ సునీల్ దేవధర్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మరియు ఎక్స్ ఎమ్మెల్సీ పి వి ఎన్ మాధవ్ సమక్షణ జరిగిన సమావేశంలో రాష్ట్ర గిరిజన మోర్చా కమిటీ అధ్యక్షులు పత్రం మీద రాష్ట్ర ప్రభుత్వం బోయ వాల్మీకి, బొంతియూ (బీసీ–ఏ) కులాలు జాబితాలోకి చేసిన తీర్మానం వ్యతిరేకిస్తూ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మరియు రాష్ట్ర గిరిజన విభాగ నాయకులు చెత్తులు మీదిగా వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ విషయం మీద కేంద్ర మంత్రులు స్పందిస్తూ ఈ బిల్లును పార్లమెంట్లో తిరస్కరించి తిరిగి పంపి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీలకు న్యాయం చేస్తామని హమ్మీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కూడా కృష్ణారావు, జాతీయ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు కె కె వి వి సత్యనారాయణ రెడ్డి,రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు ముడియం శ్రీను వాసు రావు,రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి అల్లూరి జిల్లా స్వపన కుమారి మరియు నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీలోకి పలువురి చేరిక



రాజాం (విజయభాను న్యూస్) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వంగర మండలం అరసాడ గ్రామానికి చెందిన 25 కుటుంబాలు చేరాయి. శుక్రవారం రాజాంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్లు వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వీరు టీడీపీ నుంచి వైఎస్ఆర్ సీపీలోకి వచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. వంగర ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, వంగర మండల పార్టీ కన్వీనర్ కరణం సుదర్శనరావు తది తరులు పాల్గొన్నారు.

# స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టండి

### – స్పందనలో 110 ఫిర్యాదులు స్వకరణ – కోర్టు కేసుల పై వ్యక్తిగత పర్యవేక్షణ. ఐటిడిఏ పీఓ వి.అభిషేక్



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు.. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లు వెత్తాయి. ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్, జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు, చెక్ డ్యాంల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు మంజూరు, రోడ్డు సదుపాయాలు భూముల సమస్యలపై జిల్లా వ్యాప్తంగా 110 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఐటిడి ఏ పి ఓ అధికారుల నుద్దేశించి మాట్లాడుతూ స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కారానికి శాఖాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కోర్టు కేసులు, రిట్ పిటిషన్లను జిల్లా అధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని చెప్పారు.స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులుపాడేరు మండలం గొండిలి పంచాయతీ లింగాపుట్టు గ్రామస్తులు పలాసి సింహచలం, ఎస్. సోమ రాజు వెక్ డ్యాం నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం గొన్నెల కోట గ్రామ పంచాయతీ చింత గరువు పాత కాలువపై కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు కె.నాగరాజు, కొర్రా బొంజు నాయుడు దరఖాస్తును అందజేసారు.పాడేరు మండలం ముల్లుమెట్ట గ్రామం ప్రభుత్వ పాఠశాలకు మరుగుదొడ్డి, ప్రహారీ గోడ నిర్మించాలని విద్యా కమిటి సభ్యులు పి. అమ్ములు, కె.రంభ తదితరులు వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ చాపగెడ్డ గ్రామం నుండి పనుగురాయి వరకు సిసి రోడ్డు నిర్మించాలని ఎంపిటిసి గడుతూరి నిర్మల వినతి పత్రం అందజేసారు.రాజ ఒమ్మంగి మండలం లాగరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ఉషశ్రీని రాజ ఒమ్మంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యుటేషన్ పై నియమించారని డిప్యుటేషన్ రద్దు చేసి గరా పి. హెచ్.సిలోతిరిగినియమించాలనిలాగరాయి,కింద్ర,కిర్రాబు, లబ్బర్తి గ్రామస్తులు ఈరే రాజుబాబు, ఈకా శ్రీసు వి.బాలకృష్ణ, వజ్రపు అప్పారు తదితరులు వినతిపత్రంలో పేర్కొన్నారు.రంప చోడవం రెవెన్యూ డివిజన్ గంగవరం మండలం సూరంపాలెం పంచాయతీ దోనెల పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని సర్పంచ్ బి. శివదొర, కె. దొంగబాబు తదితరులు వినతి పత్రం సమర్పించారు.పెదబయలు మండలం పెద కోడా పల్లి పంచాయతీ గొచ్చరిలో మినీ అంగన్వాడీ కేంద్రంఏర్పాటు చేయాలని కొర్రా రామన్న, మర్రి లక్ష్మయ్య, అదేవిధంగా దుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ పులుగుడలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలనిజి.రాంబాబు, కె. కొండ వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పి. అంబేద్కర్, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) వి. ఎస్. ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమ లత, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివి ఆర్.ఎం రాజు, కె. వేణు గోపాల్, పి ఐ యు ఇఇ కె. లావణ్య కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా క్రిష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, పి. హెచ్. ఓ, ఎన్, అశోక్, వివద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1వ తేదీ నాటికి పంట పొలాలకు సాగునీరు

### – ఆర్బీకేల ద్వారా ధాన్యం సేకరణ – మంత్రి అప్పలరాజు



కాకినాడ (విజయభాను న్యూస్) : జూన్ 1వ తేదీ నాటికి కాలువల ద్వారా చివరి పంటకు సాగునీరు అందిస్తామని ఈ లోగా కాలువల మరమ్మత్తు పనులు చేసేందుకు ముందస్తు నిధులను సేకరించి సిద్ధం చేస్తామని, అలాగే పండిన ప్రతి ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల (ఆర్బికే) ద్వారా సేకరిస్తామని మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్లో జరిగిన జిల్లా అభివృద్ధి మండలి (డిఆర్సి) సమావేశంనకు కాకినాడ జిల్లా ఇంచార్జ్ మంత్రి అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ సమావేశంలో ప్రజాప్రతి నిధులు, సభ్యుల నుంచి తీసుకున్న సమాధానాలతో పాటు జిల్లా అభివృద్ధిపై ఆయన విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ చివరి ఎకరాకు నీరు అందేలా ప్రజాప్రతినిధులు కోరారని దాంతో ఈ రెండు నెలల్లో పంట కాలువలకు రిపేరు చేస్తామని ఆ రిపేర్లకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగానే నిధిని సమకూర్చి సిద్ధం చేస్తామని చెప్పారు. అలాగే రైతుల ముందు పండిన పంటకు రైతుల ముంగిటనే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని చెప్పారు. బొండాలు పండించే రైతుల సమస్యలను ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తేగా సీఎం జగన్ ప్రోద్బలంతో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారని దీంతో కేంద్ర ప్రభుత్వం ఆ బొండాలు రకం ధాన్యం కొనేందుకు సిద్ధమైనట్లు చెప్పారు. పండిన ప్రతి పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు చేస్తామని ఇందులో ఎటువంటి టార్గెట్లు లేవన్నారు. ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కాకినాడ సమీపంలో ఉప్పాడ మిషన్ అర్బన్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఇంకా ఆయన రాజకీయాలపై స్పందించారు. 2019 ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నామని, వారి నుండి స్పందన అధికంగా వస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ వేణుగోపాలరావు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

### అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



ములగాడ (విజయభాను న్యూస్): పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 61 కార్పొరేటర్ కొణతాల సుధా, 62 వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావుల ఆధ్వర్యంలో గాంధీజీ వీధి సచివాలయం 1086344 పరిధిలో 70వ రోజు–గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమ%శీ%లో భాగంగా శుక్రవారం చేపట్టిన కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఇ డి సి చైర్మన్, పశ్చిమ నియోజక వర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొనిసుమారుగా 200 గడప లను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తూ,వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి ఫలాలను ఎటువంటి వర్గ వైసమ్యాలు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలను అందజేయడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రానున్న కాలంలో ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ప్రతి లబ్ధిదారులు ను పాల్గొన్న ప్రజలను సమన్వయకర్త ఆనంద్ కుమార్ కోరడం జరిగింది.

అనంతరం మరిడిమాంబ కళ్యాణ మండపంలో స్థానిక డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశంలో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మహిళలకు ఆర్థికంగా సామాజికంగా అగ్ర తాంబూలం ఇస్తుందని తెలియజేసి, నవరత్న పథకాల్లో చాలావరకు మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని, డ్వాక్రా రుణమాఫీని, అమ్మ ఒడి, చేయూత, నవ శకం , జగనన్న తోడు వంటి ఎన్నో పథకాలను జగన్మోహన్ రెడ్డి అందించి, మహిళా పక్షపాతిగా నిలిచిన జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికలో ఆశీర్వదించి, గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో...

వైఎస్ఆర్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ కృష్ణ (ఆల్ఫా) స్థానిక నాయకులు దాడి సత్యనారాయణ,కొల్లి నూక రెడ్డి, జి.ఎల్.వి. నరేష్, ఆడారి హరీష్ 90 వార్డు సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీ స్పందన బాబురావు, గృహ సారథులు, స్థానిక నాయకులు సచివాలయ సిబ్బంది ,ఆర్పీలు, వాలంటీర్లు ,యువత, మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరవాడలో ఇండోర్ స్టేడియం ప్రారంభం

### ముఖ్య అతిథిగా టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి హాజరు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలము గొర్లివానిపాలెం పంచాయితీ పరిధిలో గల సుమారు మూడు కోట్లు వెచ్చించి నిర్మించిన ఇండోర్ స్టేడియమును టిటిడి చైర్మన్ , ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి వైవి సుబ్బారెడ్డి హజరై అయన చేతులు మీదగా ప్రారంభించారు.ముందుగా అయనకు దేశుపాత్రునిపాలెం వద్ద గజమాలతో ఘన స్వాగతము పలికారు..అక్కడ నుండి సుమారు వెయ్య బైకులుతో ర్యాలీగా వేలాది మంది కార్యకర్తలు ఇండోర్ స్టేడియము వద్దకు తరలివచ్చారు..

కార్యకర్తలుతో ఇండోర్ స్టేడియము కిక్కరించుకుపోయింది.. అనంతరము స్టేడియమును అయన చేతులు మీదగా ప్రారంభించారు.స్టేడియం లోపల షటిల్ బ్యాట్మెంట్ అడారు...ఈ సందర్బంగా అయన మాట్లడుతూ క్రీడలు శారీర దృడత్వముతో పాటు మానశికదృడత్వాన్ని పెంపొందించుకోవడానికీ ఎంతగానో దోహదపడుతాయనీ అన్నారు. ఎంతో అహ్లదకరమైన ప్రదేశములో యువతకోసము క్రీడాకారులు కోసం ఎంతో చక్కటి ఇండోర్ స్టేడియం సర్కార్ నిర్మించడము ఏంతో అనందించదగ్గ విషయమనీ కొనియాడారు.. అనంతరము ఇ.బోనంగి పంచాయితీ పరిధిలో జరుగుతున్న జగనన్న మన భవిష్యత్ కార్యక్రమంలో అయన పాల్గోనీ ఇంటిఇంటికి వెళ్ళి జగనన్న ప్రభుత్వనికీ ప్రతిపక్షపార్టికి ఉన్న తేడాను వివరించారు..ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు గుడివాడ అమర్ నాధ్ ,ఎమ్మేల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , ఎమ్మేల్సి వరుదు కళ్యాణి,ఎంపిపి పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనువాస్ ,జడ్పిటిసి పియస్ రాజు,వైస్ ఎంపిపి లు బంధం నాగేశ్వరావు, బూస అప్పలరాజు, మండలపార్టి ప్రెసిడెంట్ కొనరామారావు,మండల జెసియస్ కన్వీనర్ వెన్నెల సన్యాశిరావు ,మండలములో గల సర్పంచ్లు మరియు ఎంపిటిసి తథితర్లు పాల్గోన్నారు

## ఎన్‌టిఆర్-30లో సైఫ్



ఎన్‌టిఆర్, కొరటాల కాంబోలో వస్తోన్న ఎన్‌టిఆర్-30 చిత్ర షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలోనే జరుగుతోంది. సినిమాలోని కీలక ఫైట్ సన్నివేశాలను ఇక్కడ తెరకెక్కిస్తున్నారు. విలన్‌గా నటిస్తున్న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ చిత్రీకరణకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కీలక పోరాట సన్నివేశాల చిత్రీకరణ సోమవారం రామోజీ ఫిల్మ్ సిటీలో మొదలైంది. ఎన్టీఆర్, జాన్వీ కపూర్, సైఫ్ అలీ ఖాన్ తదితరుల నేపథ్యంలో ఈ కీలక ఫైట్‌ను రూపొందిస్తున్నారు. ఎన్‌టిఆర్ ఆర్ట్స్ యువ సుధ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## పవన్ కళ్యాణ్ కు జంటగా ప్రియాంక మోహన్



ఆస్కార్ విజేత అయిన 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని నిర్మించిన డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మాణంలో ఒక భారీ యాక్షన్ డ్రామా కోసం యువ ప్రతిభావంతుడు, దర్శకుడు సుజీత్ తో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జత కట్టారు. ఈ సినిమా మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 15 న ముంబైలో ప్రారంభమైంది. కథానాయకుడు పవన్ కళ్యాణ్ ఈ వారం ప్రారంభంలోనే ఈ సినిమా సెట్స్ లో అడుగు పెట్టి అభిమానుల్లో ఉత్సాహం నింపారు.

## ఏం చేసినా తప్పే వెతుకుతుంటే ఎలా?

### ప్రియాంక చోప్రా





మనం జీవితంలో ఉన్నత శిఖరాల్ని అధిరోహిస్తుంటే ప్రోత్సహించే వాళ్లే కాదు కిందకు లాగడానికి ఎదురుచూసే వాళ్లూ ఎక్కువగానే ఉంటారంటోంది ప్రియాంక చోప్రా. హిందీ చిత్రసీమలో ఎలా అయితే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు సాధించిందో ఇప్పుడు హాలీవుడ్‌లోనూ చాలా సాధించాలని కష్టపడుతోందామె. 'ఆర్‌ఆర్‌ఆర్'కు ఆస్కార్ విషయంలో ఎంతో మద్దతుగా మాట్లాడిన ప్రియాంక ఇటీవల ఓ సందర్భంలో 'ఆర్‌ఆర్‌ఆర్'ని తమిళ చిత్రం అంటూ చేసిన వ్యాఖ్యలు నెటిజన్లకు ఆగ్రహాన్ని తెప్పించాయి.

ప్రియాంకను విపరీతంగా ట్రోల్ చేశారు. తాజాగా ఇదే విషయంపై ఆమె స్పందించింది. "నేను ఏది చేసినా అందులో తప్పులు వెతకడమే పనిగా పెట్టుకుం టున్నారు కొందరు. బహుశా అది వాళ్లకు ఆనందం కలిగించి ఉండొచ్చు. అందుకే ఇవన్నీ పట్టించుకోకపోయినా కాస్త జాగ్రత్తగా అయితే ఉంటాను. ఎందుకంటే నాకంటూ ఇప్పుడు ఓ పెద్ద ఫ్యామిలీ ఉంది. అభిమానులున్నారు.

ప్రస్తుతం నా దృష్టంతా వాళ్లమీదే పెట్టాను"అని చెప్పింది. 1950ల్లో హాలీవుడ్‌లో ఉన్న ఆధిపత్యధోరణి ఇప్పుడు మారినట్టే అనిపిస్తుందా? అంటే "ఒకప్పుడు ఓ ఐదుగురు స్టార్ హీరోలు..వాళ్ల కనుసన్నల్లోనే స్టూడియోలు ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారింది. ఇది ఓటీటీల కాలం. ప్రతిభ ఉంటే అవకాశాలకు కొదవ లేదు. అందుకే ఎంతోమంది ప్రతిభావంతులు హద్దులు చెరిపేస్తూ ప్రపంచ చిత్రసీమలో మెరుస్తున్నారు"అని చెప్పింది ప్రియాంక. ఆమె ప్రస్తుతం 'సిటాడెల్' ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉంది.

## "అభిలాష" ట్రైలర్ విడుదల





మనిషి చైతన్యానికే కాదు సమాజ చైతన్యానికి, అభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుంది. అలాంటి విద్య ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ.. "అభిలాష" సినిమాను తెరకెక్కించారు. అమర్ దీప్ హీరోగా, అశ్విని రెడ్డి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాకు శివప్రసాద్ చలువాది దర్శకుడు. శ్రీ హరిహర ధీర మూవీమేకర్స్ పతాకంపై సి.హెచ్. శిరీష నిర్మించిన ఈ సినిమా ట్రైలర్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు. ట్రైలర్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ హాస్య నటుడు పృథ్వీ విడుదల చేశారు. ఈ సందర్భంగా పృథ్వీ మాట్లాడుతూ.. "చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడాలు లేవు. ఏది ఆడితే అదే పెద్ద సినిమా. ట్రైలర్ చాలా బావుంది. ఓ మంచి పాయింట్‌తో ఈ సినిమాను తీయడం సంతోషం. చిత్ర బృదం కష్టానికి తగిన మంచి ఫలితం వస్తుందని, రావాలని కోరు కుంటున్నాను. "ఆర్ ఆర్ ఆర్" సినిమాకు ఆస్కార్ రావడంతో తెలుగు సినిమా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా మరింత ప్రస్ఫుట మైంది" అని అన్నారు. చిత్ర దర్శకుడు శివప్రసాద్ చలువాది మాట్లాడుతూ.. "వల్గారిటీకి తావులేకుండా నవరసాల్లోని అన్ని అంశాలను మేళవించి ఈ సినిమాను తీశాం. విద్యకు ఉన్న ప్రాధాన్యాన్ని సందేశాత్మకంగా ఇందులో చూపించాం. 1983లో వచ్చిన చిరంజీవి గారి అభిలాష చిత్రానికి, ఈ సినిమాకు కదా పరంగా ఎలాంటి సంబంధం లేదు. ఆ చిత్రంలో ఉరి రద్దు చేయాలని చూపిస్తే, ఇందులో చదువు వద్దన్న విలన్‌ను ఎలా ఎదుర్కోవడం జరిగిందన్న అంశాన్ని చూపించాం" అని చెప్పారు. చిత్ర నిర్మాత సి.హెచ్. శిరీష, సీనియర్ నటులు అశోక్ కుమార్, సమ్మెట గాంధీ మాట్లాడుతూ, ఇటీవల వచ్చిన బలగం సినిమా కోవలో ఈ చిత్రం కూడా విజయవంతం అవుతుందని అన్నారు. హీరో అమర్ దీప్, హీరోయిన్ అశ్విని రెడ్డి తమ కెరీర్ కు ఈ సినిమా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నటీనటులు బెల్లంకొండ వెంకట్, ఐడ్రీం అంజలి, జబర్దస్త్ రాజమౌళి, సంగీత దర్శకుడు ఎం.ఎం.కుమార్, ఫైట్ మాస్టర్ నభా, గీత రచయిత తిరుపతి, స్క్రీన్ ప్లే రచయిత పాండు చరణ్, ఇంకా సహనిర్మాత వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' రన్ టైమ్ లాక్



ఫర్హాద్ సంజీ దర్శకత్వంలో బాలీవుడ్ మెగాస్టార్ సల్మాన్ ఖాన్ తన తదుపరి చిత్రాన్ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ సినిమాకి 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. ఈ చిత్రంలో సిజ్లింగ్ బ్యూటీ పూజా హెగ్డే కథానాయిక. తమిళంలో సూపర్ హిట్ అయిన వీరమ్ చిత్రానికి ఈ సినిమా అధికారక రీమేక్.

లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ చిత్రం 144 నిమిషాల రన్ టైమ్ ని కలిగి ఉన్నట్లు సమాచారం. ఈ యాక్షన్ కామెడీ మూవీలో టాలీవుడ్ నటులు విక్టరీ వెంకటేష్, జగపతి బాబు, భూమిక చావ్లా మరియు రామ్ చరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.సల్మాన్ ఖాన్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి హిమేష్ రేష్మియా, రవి బస్రూర్, సుఖ్బీర్ సింగ్, దేవి శ్రీ ప్రసాద్, సాజిద్ ఖాన్, పాయల్ దేవ్ మరియు అమల్ మాలిక్ సంగీతం అందించారు. ఈ చిత్రం ఏప్రిల్ 21, 2023న గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది.

## నాలోని నటుడికి పరీక్ష.. విరూపాక్ష





పడి లేచిన కెరటం... సాయిధరమ్ తేజ్.. రోడ్డు ప్రమాదానికి గురైన ఆయన కొన్ని నెలలపాటు చికిత్స తీసుకుని మళ్లీ కెమెరా ముందుకొచ్చారు. 'విరూపాక్ష' చిత్రం చేశారు. కార్తీక్ దండు దర్శకత్వం వహించిన ఆ చిత్రం ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సాయిధరమ్ తేజ్ బుధవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

"తొలిసారి ఓ కొత్త జోనర్ సినిమా చేశా. ఇలాంటి సినిమాలు చూడడం వేరు, చేయడం వేరు. ఓ ఊళ్లో వరుసగా మరణాలు, వాటి వెనక మర్మం ఏమిటనేది అంతుచిక్కదు. ఊరి మీద చేతబడి చేయించారా? చేస్తే ఎవరు చేసి వుంటారనే సందేహాలు తలెత్తుతాయి. ఆ అంశాల చుట్టూ సాగే కథే ఈ చిత్రం. విరూపాక్ష అంటే శివుడి మూడో కన్ను అని అర్థం వస్తుందట. రూపం లేనిదేదో ఈ సినిమాలో ఉంటుంది. దానిపై పోరాటం ప్రధానంగా సాగే ఈ కథకి 'విరూపాక్ష' అనే పేరు సరైంది. ఈ సినిమా నాలోని నటుడికి పరీక్ష పెట్టింది. 80, 90 దశకాల నేపథ్యంలో సాగే కథ కావడంతో... అప్పట్లో మన జీవితాలు ఎలా ఉండేవి? ప్రేమలు ఎలా ఉండేవో తెలుసుకుని నటించా. 'చిత్రలహరి' నుంచి ప్రతి పాత్రకి సంబంధించి పరిశోధన చేసి నోట్స్ రాసుకోవడం అలవాటైంది. అప్పట్నుంచి చేసిన ప్రతి పాత్ర నటుడిగా నా ఎదుగుదలకి దోహదం చేసింది".

పదిహేను నిమిషాలకో కొత్త పాత్ర"భయాల్ని ఎదుర్కొని ముందుకు వెళ్లాలనే అంశాన్ని గట్టిగా నమ్ముతా. ఈ కథ కూడా అదే చెబుతుంది. సుకుమార్ రైటింగ్స్ అంటే ప్రేమకథలే గుర్తొస్తాయి. ఈ సినిమాలోనూ అంతర్లీనంగా ఓ మంచి ప్రేమకథ, భావోద్వేగాలు ఉంటాయి. భిన్న అంశాలు మిళితమైన ఓ ప్రత్యేకమైన జోనర్ ఇది. ప్రతి పదిహేను నిమిషాలకి ఓ కొత్త పాత్ర వచ్చి ఆసక్తిని రేకెత్తిస్తుంది. సుకుమార్ స్క్రీన్‌ప్లే గొప్పగా ఉంటుంది. దర్శకుడు కార్తీక్ నాకు 2019లో ఈ కథ చెప్పాడు. హరీష్‌శంకర్, అనిల్ రావిపూడి, మారుతి తర్వాత నాకు మళ్లీ ఆ తరహాలో కథ చెప్పాడు దర్శకుడు కార్తీక్. అప్పుడే తనపై నాకు నమ్మకం కలిగింది. సినిమాని బాగా తీస్తాడని అనిపించింది. నాకు మాస్ ఇమేజ్ ఉందనీ... లేదంటే నా దగ్గరికి లార్జర్ దేన్ లైఫ్ తరహా పాత్ర వచ్చిందని నేనెప్పుడూ ఏ సినిమా చేయలేదు. ఓ మంచి సినిమా, మంచి పాత్ర అనుకునే సినిమా చేస్తా. 'విరూపాక్ష' అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ఇంట గెలిచి రచ్చ గెలవాలని అనుకున్నాం. అందుకే ముందు తెలుగులో, ఆ తర్వాత ఇతర భాషల్లో విడుదల చేస్తాం".



### హెల్మెట్టే కాపాడింది

మోటార్ సైకిల్ నడపడం అంటే చాలా మందికి సరదా. కానీ హెల్మెట్ ధరించరు. నన్ను ప్రాణాలతో కాపాడింది అదే. దాన్ని ధరించడం మన బాధ్యతగా భావించాలి. ప్రమాదం నుంచి కోలుకున్నాక ఈ విషయాన్ని వీలైనంత మందికి చెబుతున్నా".

## ఈనెల 28న ఇర్ఫాన్ చివరి సినిమా విడుదల



అనుప్ సింగ్ దర్శకత్వంలో ఇర్ఫాన్ ఖాన్ నటించిన చివరి చిత్రం 'ది సాంగ్ అఫ్ స్కార్పియన్స్' ఏప్రిల్ 28న విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని చిత్రబృందం విడుదలచేసింది. రాజస్తాన్‌లో తెరకెక్కిన ఈ సినిమాలో ఒంటెలని అమ్మే వ్యాపారిగా ఇర్ఫాన్ ఖాన్ కనిపించనున్నారు. ఇరాన్ నటి ఫరాహని 'నూరన్' అనే గ్రామీణ యువతి పాత్రలో నటిస్తున్నారు. రాజస్థాన్‌లో ఓ తెగలో ప్రచారంలో ఉన్న ఓ జానపద కథ ప్రకారం అక్కడ ఓ ప్రాంతంలో తేలు కుట్టిన మనిషి 24 గంటల్లో చనిపోతాడు. అయితే తేలు కుట్టిన వ్యక్తి దగ్గరకు 'నూరన్' అనే అమ్మాయి వచ్చి పాట పాడితే, విష ప్రభావం తగ్గి మనిషి బతుకుతాడు అనేది అక్కడి ప్రజల నమ్మకం. ఈ జానపద ఇతివృత్తాన్ని ఆధారం చేసుకొని ఈ సినిమా రూపొందింది. 2020 ఏప్రిల్ 29న క్యాన్సర్ కారణంగా ఇర్ఫాన్ మరణించారు. ఆయన చనిపోయిన మూడేళ్ల తరువాత ఈ సినిమా విడుదలవుతోంది.

## ఆదిపురుష్‌లో భాగం కావడం అదృష్టం : ప్రభాస్




"న్యూయార్క్‌లోని ట్రిబెకా ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'ఆదిపురుష్' చిత్రం వరల్డ్ ప్రీమియర్‌ను ప్రదర్శించనుండటం గర్వంగా ఉంది. మన దేశ నైతికతకు అద్దం పట్టే ఈ సినిమాలో భాగం కావడం నా అదృష్టం" అన్నారు ప్రభాస్. ఓం రౌత్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటించిన 'ఆదిపురుష్' చిత్రం జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## 'దసరా' ఎఫెక్ట్.. రెమ్యునరేషన్ పెంచేసిన నాని, ఎంతంటే..



'దసరా'సినిమాతో సాలిడ్ హిట్ కొట్టాడు నాని. పాన్ ఇండియా స్థాయిలో మార్చి 30 విడుదలైన ఈ చిత్రం.. రూ.100 కోట్లకు పైగా వసూళ్లని సాధించి, నాని కెరీర్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన చిత్రంగా నిలిచింది. 'దసరా'విజయంతో నాని కాన్ఫిడెన్స్ మరింత పెరిగింది. వైవిధ్యమైన సినిమాలు తీస్తే జనం తప్పకుండా ఆదరిస్తారని అర్థమైంది. అందుకే ఇకపై వైవిధ్యమైన కథలనే ఎంచుకోవాలని నాని డిసైడ్ అయ్యారట. అంతేకాదు దసరా సక్సెస్‌తో తన పారితోషికాన్ని కూడా పెంచేశారట.

వాస్తవానికి దసరా చిత్రానికి ముందే నాని తన రెమ్యునరేషన్‌ని పెంచేశాడు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ. 20 నుంచి 22 కోట్ల వరకు తీసుకుంటున్నారు. ఇక 'దసరా' తో నాని మార్కెట్ వ్యాల్యూ పెరిగిపోయింది. దీంతో తన పారితోషికాన్ని కాస్త పెంచేశాడట. ఇకపై కమిట్ అయ్యే చిత్రాలకు రూ. 25 కోట్ల వరకు పారితోషికంగా తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. దసరా' రిలీజ్‌కు ముందే కొత్త నిర్మాత మోహన్ చెరుకూరితో తన 30వ చిత్రాన్ని నాని ప్రకటించాడు. నిర్మాత డీవీవీ దానయ్య నిర్మించబోతున్న మరో చిత్రంలో నటించడానికి కూడా నాని ఓకే చెప్పేశాడు. దీనికి వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించనున్నాడు. ఈ రెండు చిత్రాలు కాకుండా..ఇకపై కమిట్ అయ్యే సినిమాలకు నాని ఆ స్థాయిలో రెమ్యునరేషన్ తీసుకోబోతున్నారు. నాని సినిమా అంటే మినిమమ్ గ్యారెంటీ ఉంటుంది. అందుకునే నిర్మాతలు కూడా నాని రెమ్యునరేషన్ కు ఓకే చెప్తున్నారని టాక్ వినిపిస్తోంది.



# స్థాయీ సంఘం సమావేశంలో ఒక్క అంశం మినహా అన్నీ ఆమోదం

## - నగర మేయర్ మరియు స్థాయీ సంఘం చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 97 అంశాలు పొందుపరచగా, అందులో 96 అంశాలు ఆమోదం పొందాయని, మిగిలిన ఒక్క అంశానికి వాయుదా వేయడం జరిగిందని చైర్పర్సన్ తెలిపారు. అందు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి దాదాపు రూ.1395.50 లక్షలకు పనులను మెకానికల్ విభాగంలో వాహనాల మరమ్మత్తులు మొదలైన వాటికి దాదాపు రూ.65.76 లక్షలు, ప్రజారోగ్యపు విభాగానికి సంబంధించి దాదాపు రూ.307.00 లక్షలకు ఆమోదించడం జరిగిందని, 43వ అంశం వాయిదా వేయడం జరిగిందని చైర్పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ఎగ్జమినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్లు ఆర్ జి వి కృష్ణ, సింహాచలం, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల విద్యార్థులకు ధరిత్రి దినోత్సవ పోటీలు



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ఈ నెల 22న ప్రపంచ ధరిత్రి దినోత్సవం (వరల్డ్ ఎర్త్ డే) ని పురస్కరించుకొని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నగరంలోని పాఠశాలల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించినట్లు పోటీల కార్యదర్శి డాక్టర్ కె.సురేష్ కుమార్ తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు డ్రాయింగ్, ఎస్సేరైటింగ్, డిబేట్స్ పోటీలలో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు. పోటీలలో విజేతలైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు శుక్రవారం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణశాస్త్ర విభాగంలో జరిగిన కార్యక్రమంలో సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.శ్రీనివాస్, గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఇందులో గీతం వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ సభ్యులు, శ్రీసత్యసాయి విద్యాలయం, సెయింట్ జేమ్స్ పాఠశాల, ప్రెసిడెన్సియల్ పాఠశాల మరియు పొల్లాక్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సుందరంగా విశ్వవిద్యాలయ పరిసరాలను తీర్చిదిద్దాలి

**- స్వచ్ఛ క్యాంపస్ కార్యక్రమంలో భాగమైన సైనికోద్యోగులు**

**-విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరం**



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛక్యాంపస్ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వర్సిటీలో వివిధ కోర్సులో శిక్షణ పొందుతున్న సైనికోద్యోగులు భాగస్వాములయ్యారు. స్వయంగా శ్రమదానం చేసి వర్సిటీలో పలు ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సైనికోద్యోగులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందిచారు. వర్సిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో సైనికోద్యోగులు భాగం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ శ్రమదానం కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. యువత భాగస్వాములు కావడం వలన మెరుగైన ఫలితాలు సాధించడం వీలవుతుందన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, శానిటేషన్-బ్యూటిఫికేషన్ విభాగం డీన్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల ఆద్వర్యంలో ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్న 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ రేషనల్ డ్రగ్ డిస్కవరీ' జాతీయ సదస్సు పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ పదవీ విరమణ పురస్కరించుకుని ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ఆచార్య జి.గిరిజా శంకర్, వి.గిరిజా శాస్త్రి, కె.ఈశ్వర్ కుమార్, ఎం.మురళీకృష్ణ కుమార్, ఎ.కృష్ణ మంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్

అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
లా ఇలాహ ఇల్లల్లాహ్ వాల్లాహు అక్బర్
అల్లాహు అక్బర్ వావిల్లాహిల్లహమద్
జాగు చేయక రక్షింపవా మమ్ము ఓ అల్లా
నీవు రక్షింపకున్న మాకు రక్షకు లెవరు
బాగు చేయ కరుణించవా మమ్ము ఓ అల్లా
నీవు కరుణించకున్న మాకింక దిక్కెవరు

తెల్లవారు ఝామునే రోజా సహర్ చదివి
రోజా ఉపవాస దీక్షను పరమ నిష్టగా చేస్తాము
రోజుకైదుసార్లు నియమంగా నమాజ్ చేసి
దివ్య ఖురాన్ ను అతిపవిత్రంగా పఠిస్తాము
నిర్దేశిత పరజ్ ను ప్రతిరోజూ పాటించి
ధన వస్తు కనకాలిచ్చి జకాత్ నాచరిస్తాము
అభాగ్యులైన గరీబుల్ని నవాబుల్ని చేయ
ఫిత్రా దానం చేసి పౌష్టికాహారం అందిస్తాము

పవిత్ర ఆరాధనకు ఆలవాలమైన మసీదు వద్ద
ప్రేమపూర్వక భావనతో నిశ్శబ్దంగా పూజిస్తాము
దైవభక్తికి మూలకేంద్రమైన మదీనా దర్గా వద్ద
విశాల ఆలోచనా దృక్పథంతో సలాత్ చేస్తాము
హృదయంలో కలిగే చెడు తలంపుల్ని త్యజించి
భక్తి ప్రపత్తులతో ప్రతిదినమూ జమాత్ చేస్తాము
వర్గ వైషమ్యాలను మదిలో పూర్తిగా పారద్రోలి
ఈద్గాలో బారులు తీరి అత్తరేసి ఆరాధిస్తాము

ఆత్మీయతానురాగాలు ఆలింగనమయ్యే క్షణాన
ఇఫ్తారు విందుల్లో హలీముని హాయిగా ఆరగిస్తాము

షవ్వాల్ నెలవంకను చూసి ఉపవాసదీక్ష విడనాడి
ఈద్గా నమాజ్ చేసి ఈద్ ముబారక్ చెప్పుకుంటాము
కళ్ళకు సుర్మాపెట్టి కొత్త బట్టలూ ధరియించి మేము
రమదాన్ వేడుకను మనసు రంజిల్లగా జరుపుతాము
బీద ధనిక తారతమ్యం లేక అలయ్బలయ్ చేసి
మధురమైన షీర్ ఖుర్మాను ఆత్మీయులకందిస్తాము



రచన:
పల్లి నల్లనయ్య

# చందనోత్సవ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకోవలెను - భక్తులు సిటీ పోలీస్ వారికి సహకరించాలి**

**నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ**



సింహాచలం (విజయభాను న్యూస్) : సింహాచలం దేవస్థానం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి చందనోత్సవము సందర్భముగా వాహనాల మీద వచ్చే భక్తులకు, విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీసు విభాగం వారికి సూచనలచేశారు. భక్తులకు నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసి సిటీ పోలీసులకు సహకరించాలని నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ పేర్కొన్నారు.

1.చందనోత్సవం సందర్భంగా రు: 1000/- రు:300/- టికెట్లు వారు ఉచిత దర్శనానికి వెళ్లేవారు శొంఠియం వైపు నుంచి వచ్చు వాహనదారులు అందరికీ అడవివరం జంక్షన్ వద్ద ఆటోలకు, కార్లకు మరియు టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది, వారి వాహనములను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని అడవివరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను.

2.శొంఠియం వైపు నుంచి వచ్చే భారీ వాహనములకు అడివివరం వైపు ప్రవేశము లేదు కనుక శొంఠియం నుంచి వచ్చేవారు ఆనందపురం మీదుగా గాని లేదా పెందుర్తి మీదుగా కానీ వెళ్ళవలెను.

3.హనుమంత వాకవైపు నుండి ఆటోలలో, కార్లలో, two వీలర్ ల పై వచ్చే రు: 1000/- రు:300/- టికెట్లు వారు ఉచిత దర్శనానికి వచ్చేవారు అడివివరం జంక్షన్ వద్ద ఆటోలకు, కార్లకు, టూవీలర్లకు పార్కింగ్ ప్రదేశము ఏర్పాటు చేయడం జరిగింది. వారికి నిర్దేశించిన ప్రదేశంలో వాహనములను పార్కింగ్ చేసుకుని అడవి వరం జంక్షన్ వద్ద దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను.

4.హనుమంత వాకవైపు నుంచి పెందుర్తి మరియు గోపాలపట్నం వైపు వెళ్లే భారీ వాహనములు అడవి వరం వైపు నుంచి రాకుండా ఆనందపురం నుంచి లేదా మద్దిలపాలెం ఎన్ఏడి వైపు నుంచి వెళ్ళవలెను.

5.చందనోత్సవం సందర్భంగా రు:1500/- టికెట్లు వారు అందరూ కూడా సిటీ నుంచి హనుమంతవాక వైపు మీదుగా ఆరిలోవ, పైనాపిల్ కాలనీ, న్యూ టోల్గేట్ వద్దకు వచ్చి న్యూ టోల్గేట్ పక్కనే వారి కార్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది, వారు ఆ కారులను నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని బిసి వెల్ఫేర్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద వారి కోసం ఏర్పాటు చేసిన ఏసీ బస్సులలో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను. దర్శనం అనంతరం అవే ఏసీ బస్సులలో తమ పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుని తమ తమ వాహనాలలో హనుమంతవాక మీదుగా వెళ్ళవలెను.

6.గోపాలపట్నం మరియు వేపగుంట వైపు నుండి కార్లు, ఆటోలలో, two వీలర్ పై వచ్చే రు: 1000/- Rs.300/- మరియు ఉచిత దర్శనం భక్తులు పాత గోశాల నుండి సింహపురి కాలనీ వరకు ఉన్న BRTS మధ్య రోడ్ లో కార్లకు పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగినది, ఆటోలకు సింహపూరి కాలనీ నుండి అప్పన్నపాలెం వరకు ఉన్న BRTS మధ్య రోడ్ లో పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఓల్డ్ గోశాల సాయి నగర్ వద్ద two వీలర్స్ కు పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులకు వారికి నిర్దేశించిన ప్రదేశంలో తమ వాహనములను పార్కింగ్ చేసుకుని సింహపురి కాలనీ వద్ద నుండి గోసాల మీదుగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల లో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను

7.గోపాలపట్నం మరియు పెందుర్తి వైపు నుండి వచ్చే టూవీలర్ వాహనదారులకు కలశం జంక్షన్ దగ్గరలో గల శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద టూ వీలర్ పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. టూ వీలర్ వారు అక్కడ వరకు వచ్చి టూవీలర్ లను అక్కడ లో నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకొని డౌన్ హిల్ వద్ద దేవేస్థానం వారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల లో ప్రయాణం చేసి కొండపైకి వెళ్ళవలెను

8.అడవివరం జంక్షన్ వద్ద విశాలమైన రోడ్లు మరియు పార్కింగ్ ప్రదేశాలు ఉన్నందున భక్తులు సాధ్యమైనంత వరకు అడవివరం జంక్షన్ చేరుకోవలసినదిగా విజ్ఞప్తి.

9.చందనోత్సవం సందర్భంగా ఈనెల 23 వ తేది న పెందుర్తి వేపగుంట వైపు నుండి మరియు గోపాలపట్నం వైపు నుండి సింహాచలం మీదుగా హనుమంతవాక వెళ్ళవలసిన వాహనదారులు అలాగే శొంఠియం వైపు వెళ్ళవలసిన వాహనదారులు అందరూ కూడా దయచేసి మీరు ఎన్ఏడి,తాటిచెట్లపాలెం, మద్దిలపాలెం మీదగా ప్రయాణించవలసిందిగా కోరుచున్నాము

10.సబ్బవరం మరియు కొత్త వలస వైపు నుండి వాహనాలలో వచ్చే భక్తులు పెందుర్తి, అక్కిరెడ్డిపాలెం, జుత్తాడ మరియు దువ్వ పాలెం జంక్షన్ మీదుగా అడవివరం చేరుకోనవలెను.

11.చందనోత్సవం సందర్భంగా విధులకు హాజరు అయ్యే పోలీసు మరియు అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది యొక్క ద్విచక్ర వాహనాలు కొండ దిగువన గల సింహాచలం హై స్కూల్ గ్రౌండ్ వద్ద కేటాయించబడిన ప్రత్యేక పార్కింగ్ ప్రదేశములలో నిలుపుకొని ఉచిత %=ుజ% బస్సులలో కొండ మీదకు చేరుకోవలెను. కొండ మీదకు ద్విచక్ర వాహనములు అనుమతించబడవు.

12.భక్తుల కొరకు దేవస్థానము వారు ఏర్పాటుచేసిన వాహనములు తప్ప మరియే ఇతర వాహనములు చందనోత్సవం సందర్భంగా కొండమీదకు అనుమతించబడవు.

13.సింహాచలం పరిసర ప్రాంతంలో నివసించే ప్రజలందరికీ పోలీసు వారి యొక్క విన్నపము ఏమనగా దయచేసి ఈనెల 23 వ తేది న ఆత్యఅవసరం అయితే తప్పించి వాహనములలో కొండ దిగుభాగమున అనగా ఓల్డ్ గోసాల నుంచి అడవివరం కు వరకు ప్రయాణం చేయవద్దు. అత్యవసరం అయినప్పుడు మీ యొక్క ఆధార్ కార్డు పోలీసువారికి చూపించి ప్రయాణం చేయవచ్చును. దయచేసి ప్రజలందరూ కూడా పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



సీతమ్మధార (విజయభాను న్యూస్) : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు 1086136 సచివాలయం పరిధి క్రాంతినగర్ లో వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ముఖ్యఅతిధిగా పాల్గొని ఇంటింటికి వెళ్లి జగనన్న పాలనలో జరుగుతున్న మంచి గురించి అడిగి తెలుసుకుని,జగనన్న పాలనపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అలాగే ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,సచివాలయం కన్వీనర్ సీతాకుమారి,సీనియర్ గుడ్ల భాస్కరరెడ్డి,శ్రీదర్,వార్డు నాయకులు, గ్రామ పెద్దలు,గృహ సారథులు, వాలంటరీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లా దీవెనలతో అంతా మంచి జరగాలి : సీఎం జగన్

గుంటూరు: ముస్లింల పవిత్ర పండుగ రంజాన్‌ను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలియజేశారు. నెలవంక కనిపించడంతో శనివారం దేశవ్యాప్తంగా రంజాన్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఎం జగన్ ఒక ప్రకటనలో తన రంజాన్ సందేశం తెలియజేశారు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని పేర్కొన్నారాయన. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ. సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని సీఎం జగన్ అన్నారు. కఠోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, దానధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్థనలతో ధార్మిక చింతన, ఐకమత్యం.. ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని ఆయన పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని సీఎం జగన్ పేర్కొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com